News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

CK NEWS

తెలుగు దినపత్రిక


Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :286 | ఖమ్మం | మంగళవారం, నవంబర్ 17, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

వైఎస్ఆర్ నమ్మకం, జగన్ వైఖరి:

సోనియా గాంధీ పుస్తకంలోని సంచలన అంశాలు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ, కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనూ దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి (వైఎస్ఆర్) ప్రస్థానం అత్యంత ప్రాముఖ్యమైనది. కాంగ్రెస్ అధిష్టానానికి, ముఖ్యంగా సోనియా గాంధీకి వైఎస్ఆర్ అత్యంత నమ్మకస్తుడైన నాయకుడిగా పేరుగాంచారు. తాజాగా సోనియా గాంధీ రాసిన పుస్తకంలో వైఎస్ఆర్‌తో తనకున్న అనుబంధం, ఆయన మరణం తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు మరియు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గురించి పలు ఆసక్తికరమైన, సంచలనాత్మక అంశాలను పంచుకున్నారు.

వైఎస్ఆర్‌పై పూర్తి నమ్మకం -- స్వేచ్ఛాయుత నిర్ణయాలు

సోనియా గాంధీ తన పుస్తకంలో వైఎస్ఆర్‌ను స్మరించుకుంటూ, ఆయన తనకు ఎంతో నమ్మకమైన నాయకుడని పేర్కొన్నారు. వైఎస్ఆర్ చూపించిన ఆ నిబద్ధత, నమ్మకంతోనే రాష్ట్రంలో పాలనాపరమైన మరియు పార్టీపరమైన నిర్ణయాలు స్వేచ్ఛగా తీసుకోవడానికి ఆయనకు పూర్తి వెసులుబాటు

- మిగతా 2లో...



గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపికపై కాంగ్రెస్ కసరత్తు

- సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం
- పద్మశాలి, ముదిరాజ్, మున్నూరు కాపులకు రెండు స్థానాలు?
- మూడో స్థానం ఎవరికి దక్కుతుందనే దానిపై ఉత్కంఠ

గవర్నర్ కోటాలో ఖాళీ అయిన మూడు ఎమ్మెల్సీ స్థానాల భర్తీపై కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసింది. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సామాజిక, రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేయాలని భావిస్తోంది. రాష్ట్ర నాయకులతో పాటు ఢిల్లీలోని పార్టీ పెద్దలతోనూ సంప్రదింపులు జరుపుతోంది. త్వరలో జరగనున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు, ఖైరతాబాద్ ఉప ఎన్నికను కూడా పరిగణనలోకి తీసుకుని పార్టీకి రాజకీయంగా ప్రయోజనం కలిగించే నాయకులకు అవకాశం కల్పించాలనే ఆలోచనలో ఉంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కొనసాగిన గోరేటి వెంకన్న, బొగ్గారపు దయానంద్, బస్వరాజు సారయ్యల పదవీకాలం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వీరికి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ప్రతిపక్ష నేత

మిగతా 2 లో



ఆధునిక యుద్ధంలో

ఎవరూ సురక్షితం కాదు

- ఏఐ, డ్రోన్లతో మారుతున్న యుద్ధరంగ స్వరూపం
- రక్షణ దళాల అధిపతి (సీడీఎస్) జనరల్ ఎన్ఎస్ రాజా సుబ్రమణి
- ఏఎన్ఐ నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్‌లో రక్షణ దళాల అధిపతి కీలక వ్యాఖ్యలు

4

గూఢచర్యంలో హనీట్రాప్ భాగమే..

- వాయుసేన చీఫ్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ కీలక వ్యాఖ్యలు!





పింఛన్ల పంపిణీలో అరుదైన దృశ్యం

- ఒకే వేదికపై కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు
- ఊరూ వాడా ఉత్సాహంగా 'చేయూత' నూతన పింఛన్ల పంపిణీ

4

శూన్య హస్తాలు.. శుష్కప్రియాలు

- ఇదీ రేవంత్ నిర్వాకం
- తప్పచేసి మాపై నిందలా?
- మీరు చేసిన తప్పను సరిదిద్దాం
- మొబిలైజేషన్ అడ్వాన్స్ పేరిట కమీషన్లు దండుకున్నదీ మీరే
- కృష్ణాజలాల పరిరక్షణలో ప్రభుత్వం పూర్తి విఫలం
- కాంగ్రెస్ వైఫల్యంతో 25లక్షల ఎకరాల్లో ఎండిన పంట
- అకాల వర్షం నష్టాలకు ఇంతవరకు సాయం అందలేదు
- మాజీ మంత్రి హరీష్ రావు



3

కరీంనగర్ సీపీ వివాదం

- పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ
- మినీ మేడారం జాతరలో సీపీపై అనుచిత వ్యాఖ్యల కేసు

3



మినీ మేడారం జాతర సందర్భంగా జరిగిన వివాదానికి సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది.



గుండు వాణి అక్రమాస్తుల గుట్టురట్టు!

- టౌన్ ప్లానింగ్ అధికారి ఆస్తులపై ఏసీబీ దాడులు
- ఒకేసారి 28 ప్రాంతాల్లో విస్తృత సోదాలు
- హైదరాబాద్, మహబూబ్‌నగర్‌లో ఎనిమిది స్థలాల గుర్తింపు
- గతంలో రూ.75 వేల లంచం కేసులో అరెస్టు
- బంధువులు, స్నేహితుల ఇళ్లలోనూ తనిఖీలు

2

ఓట్ చోర్.. గద్దీ ఛోడ్



- భారత్ సమ్మిట్‌లో విదేశీ నేత వ్యాఖ్యలపై దుమారం!
- ఇటలీ నేత వ్యాఖ్యలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్
- జోక్యం వీసా నిబంధనల ఉల్లంఘనేనని వెల్లడి
- రాహుల్ గాంధీపై బీజేపీ, బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు

.. వివరాలు 4లో

ఎన్నికల సంఘానికి 48 ప్రశ్నలు

- సుప్రీంకోర్టుకు రాహుల్!
- ఓటర్ల జాబితా సవరణలో ఏకపక్ష నిర్ణయాలంటూ ఆరోపణలు

4



ప్రపంచానికి భారత్ సరికొత్త మార్గం చూపింది!

- భారత్‌పై బ్రిటన్ యువరాజు ప్రిన్స్ విలియమ్ ప్రశంసలు
- స్వచ్ఛ ఇంధన రంగంలో భారత్ పురోగతి అద్భుతమని కితాబు

4





చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం!

ఖాళీ రైలు బోగీల్లో ఒక్కసారిగా చెలరేగిన అగ్ని

5, 6 ప్లాట్‌ఫారాల మధ్య నిలిపిన కోచ్‌లకు మంటలు

రైల్వే సిబ్బంది అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం

ప్రాణనష్టం లేదని వెల్లడించిన అధికారులు

చర్లపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలో సోమవారం ఒక్కసారిగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్ నంబర్ 5, 6 మధ్య నిలిపి ఉంచిన ఓ ఖాళీ రైలు బోగీల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు పక్కనున్న ఇతర బోగీలకు కూడా వ్యాపించడంతో దట్టమైన పొగలు ఆకాశాన్ని కమ్మేశాయి. ఈ ఘటనతో స్టేషన్ ప్రాంగణంలోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బోగీల నుంచి మంటలు, పొగలు రావడాన్ని గమనించిన రైల్వే స్టేషన్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ప్రమాద తీవ్రత పెరగకముందే ప్లాట్‌ఫామ్‌పై ఉన్న ప్రయాణికులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మంటలు ఇతర రైళ్లకు, స్టేషన్ ఆస్తులకు వ్యాపించకుండా ఉండేందుకు తక్షణమే విద్యుత్ సరఫరాను నిలిపివేసి, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. రైల్వే పోలీసులు, స్థానిక ఉన్నతాధికారులు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ప్రమాద సమయంలో రైలు కోచ్‌లు పూర్తిగా ఖాళీగా ఉండటంతో పెను ప్రమాదం తప్పిందని, ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, ప్రాణనష్టం సంభవించలేదని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.

టీపీవో గుండు వాణి అక్రమాస్తుల గుట్టురట్టు!

ఒకేసారి 28 ప్రాంతాల్లో విస్తృత సోదాలు

హైదరాబాద్, మహబూబ్‌నగర్‌లో ఎనిమిది స్థలాల గుర్తింపు

ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై మొయినాబాద్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం నుంచి అత్తాపూర్‌లోని ఆమె నివాసంతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని బంధువులు, స్నేహితుల ఇళ్లలో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం 28 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ముమ్మర తనిఖీలు చేపట్టాయి. గత సెప్టెంబర్ 30న మొయినాబాద్ టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో జరిగిన లంచం వ్యవహారంలో గుండు వాణి ఏసీబీకి పట్టుబడ్డారు. ఓ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు ఆమె రూ.75 వేలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వాణి తరఫున సీనియర్ అసిస్టెంట్ యలమోని సుదర్శన్ ఆ నగదును స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతడి నుంచి రూ.75 వేల నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు, ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. లంచం కేసు తదుపరి విచారణలో భాగంగా వాణి అక్రమాస్తులపై ఏసీబీ అధికారులు దృష్టి సారించారు. ప్రాథమిక దర్యాప్తులో హైదరాబాద్‌లో నాలుగు, మహబూబ్ నగర్‌లో మరో నాలుగు ప్రాంతాల్లో విలువైన స్థలాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఆస్తులకు సంబంధించి వారం రోజుల క్రితమే ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. వాణి నివాసంతోపాటు బంధువులు, స్నేహితుల ఇళ్లలో మొత్తం 28 ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయని, తనిఖీలు పూర్తయిన తర్వాత స్వాధీనం చేసుకున్న ఆస్తులు, నగదు, ఇతర పూర్తి వివరాలను వెల్లడిస్తామని అధికారులు పేర్కొన్నారు.

ఖేలో ఇండియాకు విస్తృత ప్రచారం కల్పించాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

రాష్ట్రంలో డిసెంబర్ 11 నుంచి 22 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు పటిష్ఠమైన ఏర్పాట్లు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి కూడా అంతర్జాలం ద్వారా సమావేశంలో పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌తోపాటు హనుమకొండ, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న ఈ పోటీలకు సుమారు ఎనిమిది వేల మంది క్రీడాకారులు, ఇతర ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఖేలో ఇండియా క్రీడలపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని సీఎస్ సూచించారు. ప్రధాన కూడళ్లు, బహిరంగ ప్రదేశాల్లో ప్రచార ఫలకాలు ఏర్పాటు చేయడంతోపాటు క్రీడల చిహ్నం, గుర్తులను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ముఖ్యంగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, కాజీపేట రైల్వే స్టేషన్లు, ప్రధాన బస్టాండ్లలో ప్రత్యేక ప్రచార ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. క్రీడల ప్రాధాన్యాన్ని తెలియజేసేలా జ్యోతి ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. పోటీలు జరిగే వేదికల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు సిద్ధం చేయడంతోపాటు క్రీడాకారులకు నాణ్యమైన వసతి, రవాణా సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో క్రీడా పోటీలను వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపికపై కాంగ్రెస్ కసరత్తు

మొదటి పేజీ తరువాయి

మధుసూదనాచారి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఖాళీ అయిన ఈ స్థానాల్లో కొత్తవారి నియామకంపై ఇప్పుడు పార్టీలో విస్తృత చర్చ సాగుతోంది. అధికారంలోకి రావడానికి కృషి చేసిన పలువురు నాయకులు ఈసారి తమకు అవకాశం లభిస్తుందని ఆశిస్తున్నారు.

బీసీలకు ప్రాధాన్యంపై సీఎం హామీ

ప్రభుత్వానికి మరో రెండేళ్ల పదవీకాలం మాత్రమే మిగిలి ఉండటంతో, వచ్చే ఎన్నికలకు ముందే సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. ముఖ్యంగా బీసీ ఓటర్లను ఆకర్షించేందుకు అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాలు రచిస్తున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ కూడా ఈ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడంపై దృష్టి పెట్టింది. ఇటీవల జరిగిన రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారికే అవకాశం కల్పించడంతో బీసీల్లో అసంతృప్తి వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలకు ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలోనే ప్రకటించారు. సిరిసిల్ల, రవీంద్రభారతి సభల్లో ఈ విషయాన్ని వెల్లడించారు. మూడు స్థానాల్లో రెండింటిని పద్మశాలి,



ముదిరాజ్, మున్నూరు కాపు సామాజిక వర్గాలకు కేటాయించే ఆలోచనను కూడా బయటపెట్టారు. పద్మశాలి సామాజిక వర్గం నుంచి దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ కుమార్తె పవిత్ర వాణి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ కుటుంబానికి ప్రాతినిధ్యం కల్పించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈరవత్రి అనిల్, పున్నా కైలాష్ పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన తర్వాత ఆ సామాజిక వర్గానికి ప్రాధాన్యం కల్పించే ప్రయత్నాల్లో భాగంగా గుండు సుధారాణికి వరంగల్ కాకతీయ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్ పదవి కట్టబెట్టిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి నీలం మధు పేరు పరిశీలనలో ముందున్నట్లు తెలుస్తోంది. మున్నూరు కాపు వర్గం నుంచి ముఖ్యమంత్రికి సన్నిహితుడిగా పేరున్న కరీంనగర్ లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేశంకు అవకాశం దక్కవచ్చని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వీరితో పాటు చరణ్ కౌశిక్ యాదవ్, లోకేశ్ యాదవ్, చనగాని దయాకర్, నేరెళ్ల శారద పేర్లు కూడా ఆశావహుల జాబితాలో ఉన్నాయి. మిగిలిన మూడో ఎమ్మెల్సీ స్థానాన్ని ఏ సామాజిక వర్గానికి కేటాయించాలనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. బీసీలకే మరో అవకాశం ఇస్తారా? లేక ఎస్సీ, ఓసీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తారా? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఓసీల్లో బ్రాహ్మణ సామాజిక వర్గానికి కేటాయిస్తే హర్కర వేణుగోపాల్‌రావు పేరు పరిశీలనకు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఎస్సీలకు అవకాశం కల్పిస్తే మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, దొమ్మాటి సాంబయ్య పేర్లు వినిపిస్తున్నాయి. సామాజిక సమతుల్యతతో పాటు రానున్న ఎన్నికల్లో పార్టీకి కలిగే ప్రయోజనాలను బేరీజు వేసిన తర్వాతే కాంగ్రెస్ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

విద్యుత్ సరఫరా వ్యవస్థ సమర్థ నిర్వహణ

- **ఎల్‌నినో ప్రభావం ఉన్నా సరఫరాలో అంతరాయం ఉండొద్దు**
- **రబీలోనూ రైతులు, అన్ని వర్గాల వినియోగదారులకు నిరంతరాయంగా సరఫరా**
- **విద్యుత్తు ఉన్నతాధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. విద్యుత్ డిమాండ్ చరిత్రాత్మక గరిష్ఠ స్థాయికి చేరుకున్నా వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయడంలో విద్యుత్ సంస్థలు సమర్థంగా పనిచేస్తున్నాయని అభినందించారు. రానున్న రబీ సీజన్‌లోనూ ఇదే పనితీరును కొనసాగిస్తూ రైతులు, గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు నిరంతరాయంగా విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాభవన్‌లో ఇంధన శాఖ ఉన్నతాధికారులు, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులతో విద్యుత్ సరఫరా పరిస్థితిపై సోమవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, సరఫరా నిర్వహణ, మౌలిక సదుపాయాల విస్తరణ, రానున్న



రబీ సీజన్‌కు విద్యుత్ సంస్థల సన్నద్ధతపై చర్చించారు. అక్టోబర్ 16న రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 20,018 మెగావాట్లకు చేరుకుని చరిత్రాత్మక గరిష్ఠ స్థాయిని నమోదు చేసిందని గుర్తు చేశారు. వరుసగా రెండో రోజు కూడా 20,003 మెగావాట్ల స్థాయిలో విద్యుత్ డిమాండ్ నమోదైనప్పటికీ విద్యుత్ సంస్థలు సమర్థంగా సరఫరా చేశాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏటా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని, గత ఏడాది నవంబర్ 16న 8,522 మెగావాట్లుగా ఉన్న గరిష్ఠ డిమాండ్ ఈ ఏడాది అదే తేదీన 12,802 మెగావాట్లకు చేరిందని వివరించారు. ఇందులో టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో 8,859 మెగావాట్లు, ఎస్పీడీసీఎల్ పరిధిలో 3,595 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదైందన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా జల విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 4,000 మెగావాట్ల కొరత ఏర్పడినప్పటికీ ఖరీఫ్ లో రైతులతోపాటు అన్ని వర్గాల వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ ఇబ్బందులు లేకుండా సరఫరా చేయడం అభినందనీయమన్నారు. ఇదేవిధంగా రబీ సీజన్‌లోనూ విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మరోవైపు పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సరఫరా, మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నట్లు అధికారులు వివరించారు. దావూద్‌ఖాన్‌గూడ, బడంగ్‌పేట ప్రాంతాల్లో కొత్తగా నిర్మించిన రెండు 33/11 కేవీ సబ్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. వీటి ద్వారా సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడంతోపాటు సరఫరా నాణ్యత, విశ్వసనీయత మెరుగుపడుతుందని వెల్లడించారు. రబీ సీజన్‌లో దీర్ఘకాలిక పొడి వాతావరణం ఉండే అవకాశాలున్నందున విద్యుత్ డిమాండ్‌లో ఆకస్మిక పెరుగుదల సంభవించే పరిస్థితులను ముందుగానే అంచనా వేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. డిమాండ్‌ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన విద్యుత్‌ను సమకూర్చుకోవాలని, ఏ ఒక్క వర్గం వినియోగదారుడికీ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి.పాటిల్, డైరెక్టర్లు శివాజీ, చక్రపాణి, నరసింహ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ నమ్మకం, జగన్ వైఖరి

- మొదటి పేజీ తరువాయి

కల్పించామని తెలిపారు. ఇచ్చిన స్వేచ్ఛను, నమ్మకాన్ని వైఎస్ఆర్ చివరివరకు నిలబెట్టుకున్నారని ఆవిడ కొనియాడారు. వైఎస్ఆర్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీని, ముఖ్యంగా తమ కుటుంబ తీవ్ర బాధకు గురిచేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

మరణాంతరం పరామర్శ – ఓదార్పు వేళ జగన్ వ్యాఖ్యలు

వైఎస్ఆర్ మరణించిన తర్వాత పరామర్శించేందుకు వైఎస్ కుటుంబం వద్దకు వెళ్లిన సందర్భాన్ని సోనియా గాంధీ గుర్తు చేసుకున్నారు. అక్కడ విజయమ్మ, షర్మిల తీవ్ర దుఃఖంలో ఉండటం చూసి తనకు ఎంతో బాధ కలిగిందని తెలిపారు. అయితే, అదే సమయంలో జగన్‌తో ఓదార్పుగా మాట్లాడుతుంటే జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ "తర్వాత జరగాల్సింది చూద్దాం" అని అన్నారని, ఆ సమయంలో ఆయన వ్యాఖ్యల వెనుక ఉన్న ఉద్దేశం తనకు అర్థం కాలేదని సోనియా గాంధీ రాసుకొచ్చారు.

సిఎం పీఠం కోసం కబురు – ఢిల్లీ భేటీ

వైఎస్ఆర్ మరణించిన కేవలం ఎరెండురోజుల వ్యవధిలోనే జగన్మోహన్ రెడ్డి ఢిల్లీకి సందేశం పంపారని పుస్తకంలో పేర్కొన్నారు. మెజారిటీ ఎమ్మెల్యేలు తనకే మద్దతు ఇస్తున్నారని, అందువల్ల తనే ముఖ్యమంత్రిని కావాలని కోరుకుంటున్నట్లు జగన్ కబురు పంపినప్పటికీ, తాను అప్పుడు ఎలాంటి నిర్ణయాన్ని వెల్లడించలేదని సోనియా స్పష్టం చేశారు. ఆ తర్వాత జగన్ తన కుటుంబసమేతంగా వచ్చి కలిసినప్పుడు, ఆయనకు ముఖ్యమంత్రి పదవి కావాలని అడిగారు. బాబాయి రాజకీయాలు చేసుకుంటారని, నువ్వు వ్యాపార వ్యవహారాలను చూసుకోవాలని కొద్ది రోజుల తర్వాత ముఖ్యమంత్రి పదవి గురించి చూద్దామని తాను సలహా ఇచ్చినట్లు తెలిపారు.

జగన్ ప్రవర్తనపై విమర్శలు – సిఎం నిర్ణయంపై తిరస్కరణ

జగన్మోహన్ రెడ్డి వైఖరి, ప్రవర్తన, అతని కంపెనీలు ఆర్థిక లావాదేవీలు సరిగ్గా లేవని, సీనియర్ నాయకులుకు చాలా అవమానాలు చేశాడు అని అంతకుముందే చాలామంది తనకు చెప్పారని, అయితే నేరుగా కలిసినప్పుడు ఆయన మాట్లాడే విధానం, ప్రవర్తన ద్వారా అది స్పష్టమైందని సోనియా గాంధీ వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడే రీతి అంతా ఒక రకంగా అనిపించిందని, అలాంటి వ్యక్తిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమించడం ఏమాత్రం సరికాదని తాను స్పష్టమైన నిర్ణయానికి వచ్చినట్లు సోనియా గాంధీ తన పుస్తకంలో సుదీర్ఘంగా వివరించారు.

వైఎస్ఆర్‌కే హెచ్చరికలు – అక్రమార్జనపై ఆందోళన

వైఎస్ఆర్ జీవించి ఉన్న కాలంలోనే, 2009 ఎన్నికల కంటే ముందే జగన్ ఆస్తులు, అక్రమార్జన వ్యవహారాలపై వైఎస్ఆర్‌ను హెచ్చరించినట్లు, విచారణకు ఆదేశాలు ఇస్తాము అని వైఎస్ఆర్ కు తెలిపినట్లు సోనియా గాంధీ వెల్లడించారు. దీనిపై వైఎస్ఆర్ స్పందిస్తూ.. జగన్ తన మాట వినడం లేదని, అయినప్పటికీ ఇప్పుడు ఎలక్షన్లు ఉన్నాయని, జగన్ ను తన మార్గంలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తానని 2009 ఎన్నికల ముందే తనతో వైయస్సార్ చెప్పారని సోనియా గాంధీ తన పుస్తకంలో పేర్కొన్నారు.

కరీంనగర్ సీపీ వివాదం

మినీ మేడారం జాతర సందర్భంగా జరిగిన వివాదానికి సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా వాయిస్ శాంపిల్ ఇవ్వాలంటూ పోలీసులు జారీ చేసిన నోటీసులను సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో దర్యాప్తు కోసం కౌశిక్‌రెడ్డి తన వాయిస్ శాంపిల్‌ను పోలీసులకు అందించాల్సి ఉంటుంది. కరీంనగర్ జిల్లా వీణవంక పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసు విచారణలో భాగంగా వాయిస్ శాంపిల్ ఇవ్వాలని పోలీసులు కౌశిక్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు. అయితే తాను కరీంనగర్ పోలీస్ కమిషనర్‌ను దూషించలేదని, ఉద్దేశపూర్వకంగా చేసిన ఫిర్యాదు ఆధారంగానే కేసు నమోదు చేశారని ఆయన కోర్టును ఆశ్రయించారు. పోలీసుల నోటీసులను రద్దు చేయాలని కోరారు. ఈ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. ఈ ఏడాది జనవరి చివరిలో వీణవంకలో నిర్వహించిన మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా ఈ వివాదం చోటుచేసుకుంది. జాతరకు పరిమిత సంఖ్యలో వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని పోలీసులు స్పష్టం చేయగా, కౌశిక్‌రెడ్డి భారీ కాన్వాయ్‌తో రావడంతో వివాదం మొదలైంది. తన కుటుంబ సభ్యులతో కలిసి రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారని పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదం జరిగిందని, కరీంనగర్ పోలీస్ కమిషనర్‌పై మతపరమైన వ్యాఖ్యలు చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. జాతర సందర్భంగా పోలీసుల సూచనల మేరకు నాలుగు వాహనాలకు అనుమతి ఇవ్వడంతో కౌశిక్‌రెడ్డి గద్దెల వద్దకు చేరుకున్నారు. అక్కడ దళిత మహిళా సర్పంచ్‌తో కొబ్బరికాయ కొట్టించాలని ఆయన పట్టుబట్టినట్లు సమాచారం. స్థానిక ట్రస్టీ వర్గాలతో విభేదాల నేపథ్యంలో శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని భావించిన పోలీసులు ఎమ్మెల్యేను, ఆయన కుటుంబ సభ్యులను అక్కడి నుంచి తరలించారు. ఈ పరిణామాల నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 126(2), 132, 196, 299 తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మరోవైపు, జాతరలో మొక్కులు చెల్లించుకోకుండా ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటోందని బీఆర్ఎస్ నేతలు గతంలో ఆరోపించారు. తాజా హైకోర్టు తీర్పుతో ఈ కేసు దర్యాప్తులో వాయిస్ శాంపిల్ సేకరణకు మార్గం సుగమమైంది.

నర్సాపురంలో ఘనంగా బొడ్రాయి పండుగ వేడుకలు

| గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన గ్రామ ప్రజలు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్16. యాదాద్రి బోనగిరి జిల్లా వలిగొండ: మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి బొడ్రాయి (నాభిశిల) పండుగ వేడుకలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య యజ్ఞహోమం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. బైండ్ల కళాబృందం ఆధ్వర్యంలో సంప్రదాయ పూజా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బొడ్రాయికి జలాభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ కావటి మంజుల ఉప్పలయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామ దేవత ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మట్టిపల్లి శ్రావణ్ కుమార్ యాదవ్, వార్డు సభ్యులు వేల్పుల కళమ్మ కొమురెల్లి, కావటి భాగ్యమ్మ ఐలయ్య, వేల్పుల వెంకటేశ్వర్లు యాదవ్, వేల్పుల మంగమ్మ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల యాద మల్లయ్య, కూరెళ్ల నందిని దేవేందర్, నరహరి, బుంగపట్ల నరహరి, నార్కెట్‌పల్లి ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన ప్రజావాణిలో ఫిర్యాదు



నవంబర్ (16) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.
19 అప్లికేషన్ ఇచ్చిన స్కూల్ అటెండర్
స్కూల్ అటెండర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
పెండింగ్ జీతాలు చెల్లించాలి -- కనీస వేతనం రూ. 21,000 ఇవ్వాలి
పాఠశాలల్లో పనిచేస్తున్న అటెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని (టీ యు సి సి) (ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్) జిల్లా నాయకులు చిరంజీవి డిమాండ్ చేశారు.
కంగ్టి మండల కేంద్రంలో సమావేశం సందర్భంగా
స్కూల్ అటెండర్లకు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు. ప్రతి నెల ఒకటో తేదీన క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.
అలాగే ప్రతి నెల ఒకే విధంగా జీతాలు చెల్లించాలని, అటెండర్లకు కనీస వేతనం రూ. 21,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి వారి కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాలని కోరారు.
పాఠశాలల్లో అటెండర్లు చేస్తున్న సేవలకు తగిన గుర్తింపు, న్యాయమైన వేతనాలు కల్పించాలని అధికారులను కోరారు.
స్కూల్ అటెండర్ల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేసి, వేతనాలు పెంచకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చిరంజీవి హెచ్చరించారు. సిద్ధి రాములు వెంకటరెడ్డి చంద్రకాంత్ నల్గొండ సక్రం లలితమ్మ మీరాబాయి కిష్టమ్మ సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు "చెడు వ్యసనాలకు" దూరంగా ఉండాలి- కొండయ్య సేవలు అభినందనీయం

జాతీయ బాలోత్సవం లో.. పుతుంభాక

మధిర నవంబర్ 16(సికె న్యూస్)



మధిర టౌన్, నవంబర్ 16. అతని ప్రచారం ఓ వినూత్నం, అతని లక్ష్యం సమాజహితం సమాజంలో ఎన్నోఏళ్ళుగా ఉన్న సామాజిక మానసిక రుగ్మతలపై తనదైన శైలిలో వీలు దొరికితే చాలు ఎక్కడ జనం వుంటే అక్కడ వాలి పోతాడు... అతనే ప్రముఖ సామాజిక సేవకుడు (మధిర ఆశ మిత్ర)జానపద కళాకారుడు, జాతీయ అవార్డు గ్రహీత లంకా కొండయ్య.
రుగ్మతలపై "అపగాహనా నివారణ" గడచిన రెండు రోజులు క్రితం ఖమ్మం జిల్లా మధిర పట్టణం లో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణ పరిధిలో నిర్వహించిన జాతీయ స్థాయి బాలోత్సవం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పీహెచ్ సీ హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య కార్యక్రమంనకు హాజరైన విద్యార్థులకు, తల్లి తండ్రులకు గురువులకు, హాజరైన వివిద ప్రేక్షకులకు ప్రపంచాన్నీ పట్టి పిడిస్తున్న హెచ్ ఐ వి /ఎయిడ్స్ మహమ్మారి పై, మత్తు పదార్థాలు నివారణ తదితర విషయాలు గురించి సంపూర్ణముగా అవగాహన పరచినారు. ముందుగా హాజనా ప్రముఖులు చేతులు మీదుగా బాలో త్సవ్ వేదిక మీద ఆవిష్కరణ, ప్రజల అవగాహన నిమిత్తం చేసినారు. అనంతరం కొండయ్య ఆ ప్రాంగణంలో అందరికి హెచ్ఐవి /ఎయిడ్స్ గురించి కరపత్రాలు పంచి పెట్టినారు. రామభక్త సీతయ్య కళా పరిషత్ అధ్యక్ష, కార్యదర్సిలు ప్రముఖ రంగస్థల కళాకారులు సమాఖ్య అధ్యక్షులు పుతుంభాక శ్రీ కృష్ణ ప్రసాద్ రావు, మధిర బాబ్జ, ప్రముఖ రెడ్డి సంఘ నాయకులు టీవీ రెడ్డి, కవి రాష్ట్ర కో ఆఫ్ రేటివ్ విశ్రాంతి ఉద్యోగి యల్లగందులు రాధకృష్ణ, కళాకారులు పెద్దలు జంగాల గురువులు, ప్రముఖ ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు, ప్రముఖ సీనియర్ పాత్రికేయ మిత్రులు ఆంధ్ర ప్రభ స్టాఫ్ రిపోర్టర్ పాగి బాలస్వామి, ప్రముఖ పౌరాణిక జానపద కళాకారుడు మహంత బాబు, సిపిఐ నాయకులు, ప్రజా నాట్య మండలి కళాకారులు పంగా శేషగిరి రావు, మొదలగు వారి చేతులు మీదుగా ఆవిష్కరణ చేసినారు. అనంతరం పెద్దలు మాట్లాడుతూ లంకా కొండయ్య నిరంతరం జన సమూహశీలో ఏదో ఒక సామజిక సమస్యపై అవగాహన పరిచి జన చైతన్య చేయటం ఎంతో అభినందననియం అని వారు అన్నారు.

పెబ్బేరులో 715 మందికి కొత్త చేయూత పెన్షన్లు మంజూరు : కలెక్టర్ ఆదర్శ్ సురభి...

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, స్మార్ట్ రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పెబ్బేరు, నవంబర్ 16(సి కే న్యూస్)పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ, మండల పరిధిలో నూతనంగా మంజూరైన 715 చేయూత పెన్షన్ల మంజూరు ఉత్తర్వు ప్రతులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. పెబ్బేరులోని వల్లపు రెడ్డి అనసూయమ్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో అమలైన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే ప్రజా ప్రభుత్వం మరిన్ని పథకాలను అమలు చేస్తోందన్నారు.మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజలకు మేలు జరుగుతోందని తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మరో 276 ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు.ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకు సుమారు రూ. 9.50 కోట్ల పెన్షన్లు అందిస్తుండగా, కొత్త పెన్షన్లతో కలిపి ఈ మొత్తం సుమారు రూ. 11 కోట్లకు చేరిందన్నారు. ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్న ఇందిరా కుటుంబ జీవిత బీమా యోజన ద్వారా కుటుంబ పెద్ద మరణిస్తే బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థికసాయం అందించనున్నట్లు వివరించారు.
రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.గత పాలకుల నుంచి వారసత్వంగా వచ్చిన ఆర్థిక భారాలు ఉన్నప్పటికీ హామీలను అమలు చేస్తూ పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతో పాటు అన్ని వర్గాలకు సమానంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.
జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గెజిటెడ్ అధికారుల పరిశీలన అనంతరం అర్హులను గుర్తించి పారదర్శకంగా పెన్షన్లు మంజూరు చేశామన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పటికే సుమారు 70 వేల మందికి నెలకు రూ. 17 కోట్ల పెన్షన్లు అందుతున్నాయని, తాజాగా మరో 8,500 మంది కొత్త లబ్ధిదారులు చేరారని తెలిపారు.పెబ్బేరు మండల, మున్సిపాలిటీ పరిధిలో గతంలో 5,250 మంది పెన్షన్లు పొందుతుండగా, తాజాగా మరో 715 మందికి పెన్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.అనంతరం నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులు,ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అతిథులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్‌పర్సన్ సుమిత్ర ఎల్లారెడ్డి,కౌన్సిలర్లు శివసాయి,తాటికొండ కృష్ణ, ఆర్డీవో సుబ్రహ్మణ్యం,డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, ప్రజాప్రతినిధులు, అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరు,

| ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,
| సర్పంచ్ ఆధ్వర్యంలో పెన్షన్ మంజూరు,



(సీ కే న్యూస్) చేగుంట /చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన అర్హులైన వికలాంగుల వితంతుల నూతన పెన్షన్ మంజూరు దుబ్బాక నియోజకవర్గం, భూంపల్లి మండల కేంద్రంలో కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు,
ఈ కార్యక్రమంలో పోలంపల్లి గ్రామానికి చెందినలబ్ధిదారులకు మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నూతన పెన్షన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా పొలంపల్లి సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి మాట్లాడుతూ, పోలంపల్లి గ్రామానికి చెందిన 5, గురు లబ్ధిదారులకు మంజూరు, అయ్యాయి మిగిలిన లబ్ధిదారులకు కూడా త్వరలోనే కొత్త పెన్షన్లు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలుపుతూ, గ్రామ అభివృద్ధికి సహకరించాలని మంత్రి, ఎమ్మెల్యేని కోరారు.
నూతన పెన్షన్ మంజూరు చేసిన ప్రభుత్వానికి, మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి గ్రామ ప్రజల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో చెన్నారెడ్డి, సెక్రెటరీ వెంకటేష్, సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సమ్మె విరమణ పత్రం అందజేత --
సమ్మె కాలపు వేతనాలు మంజూరు చేయాలని చీనవీ జీూజ వినతి



సీకే న్యూస్ ప్రతినిధి -వనపర్తి: చీనవీ జీూజ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్‌ను కలిసి, 32 రోజుల సమ్మెను తాత్కాలికంగా విరమించి తిరిగి విధుల్లో చేరినట్లు తెలియజేస్తూ సమ్మె విరమణ పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా సమ్మె కాలానికి సంబంధించిన 32 రోజుల వేతనాన్ని మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా ణవీడనూ డాక్టర్ భాస్కర్ నాయక్ ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అటెండెన్స్, ఆన్‌లైన్ రిపోర్టింగ్‌లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని, ప్రజలకు వైద్య సేవలు నిరంతరాయంగా అందించాలని తెలిపారు. గత 32 రోజుల సర్వీస్ గ్యాప్‌ను భర్తీ చేసేలా ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో చీనవీ జీూజ జిల్లా అధ్యక్షుడు ఈ. పరశురాముడు, జిల్లా వైస్ ప్రెసిడెంట్లు డాక్టర్ శ్రీకాంత్, కె. సుమిత్ర, చీనవీ జీూజ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు ఎస్. భరత్ కుమార్ రెడ్డి, జీూజ సలహాదారు వి. వెంకట కృష్ణారెడ్డి, జాయింట్ సెక్రటరీ గిరిజ, కోశాధికారి బి. రాఘవేందర్, జిల్లా కోఆర్డినేటర్లు బాసిత్ ఖాన్, డాక్టర్ సుమిత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.డి. సయ్యద్ హుస్సేన్, సెక్రటరీ ఎ. కృష్ణవేణితో పాటు చీనవీ ఉద్యోగులు పి.డి. సుమిత్ర, మౌనిక, శ్వేత, సుజాత, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కును పంపిణీ చేసిన మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు



మధిర నవంబర్16(సికె న్యూస్) మధిర పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మధిర పట్టణానికి చెందిన పసుమర్తి రజిని కి కళ్యాణ లక్ష్మి పథకం చెక్కును మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లులి అందజేశారు.పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోదుగు బాబు, గద్దల రాజా, లింగంపల్లి అప్పారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన 28వ బాలోత్సవ్ వేడుకలు, ప్రత్యేక ఆకర్షణగా మన్విక అయ్యప్ప స్వామి గెటప్

| కూచిపూడి నృత్యంలో మహిళలకు ద్వితీయ బహుమతి
| భరత్ స్కూల్ లో నుంచి అదరగొట్టిన అక్కాచెల్లెళ్ళు



మధిర నవంబర్ 16(సికె న్యూస్)మధిరలో నిర్వహించిన 28వ జాతీయ స్థాయి బాలోత్సవ్ వేడుకలు భాగంగా భరత్ స్కూల్ నందు ఎల్‌కేజీ చదువుతున్న మన్విక అయ్యప్ప స్వామి గెటప్‌లో అందరినీ ఆకట్టుకుని వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అయ్యప్ప స్వామి వేషధారణలో మన్విక ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకొని మొదటి స్థానంలో నిలిచింది.అలాగే నిన్న నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీల్లో మహిక తన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ద్వితీయ బహుమతిని సాధించింది. చిన్న వయసులోనే ప్రతిభను చాటుకున్న ఈ చిన్నారి అక్కా చెల్లెలను భరత్ విద్యా సంస్థల అధినేత శీల వెంకటరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు వారితో పాటుగా పలువురు అభినందనలు తెలిపారు. చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభను కనబరిచిన చిన్నారుల తల్లిదండ్రులు భాను ప్రసాద్ సుధారాణి లకు ఉపాధ్యాయులు మరియు నిర్వాహకులు అభినందనలు తెలియజేశారు.

ప్రజావాణిలో 11 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందించి బాధితులకు న్యాయం చేయాలి -- ఎస్పీ సునీతారెడ్డి

సీకే న్యూస్ ప్రతినిధి -- వనపర్తి జిల్లా:ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సునీతారెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు.
సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 11 మంది బాధితులు తమ సమస్యలపై ఎస్పీకి ఫిర్యాదులు అందజేశారు.ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేస్తూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.
ప్రజావాణిలో అందిన 11 ఫిర్యాదుల్లో భార్యాభర్తల సమస్యలకు సంబంధించి 2, భూ వివాదాలకు సంబంధించి 2, పరస్పర గొడవలకు సంబంధించి 7 ఫిర్యాదులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.



దళితుల ఐక్యత, ఆత్మగౌరవమే లక్ష్యం...

- ఈ నెల 22న చలో నాగర్‌కర్నూల్ దళిత చైతన్య సభ...
- గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శివసేన రెడ్డి..



పెబ్బేరు నవంబర్16 (సి కే న్యూస్)దళితుల ఐక్యత, ఆత్మగౌరవం,సామాజిక సమానత్వమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి అన్నారు.ఈ నెల 22న నాగర్‌కర్నూల్‌లో నిర్వహించనున్న చలో నాగర్‌కర్నూల్ దళిత చైతన్య సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు ఈరపోగు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన దళిత చైతన్య సభ గోడపత్రికను ఎమ్మెల్యే మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శివసేనరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,డీసీసీ అధ్యక్షులు శివసేనారెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో దళితులకు సముచిత గౌరవం,సమాన అవకాశాలు కల్పించడంతోపాటు వారి అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. దళిత సమాజం ఐక్యంగా ఉండి హక్కుల సాధన, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.సామాజిక న్యాయం,సమానత్వం సాధించడంలో దళిత చైతన్య సభలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ నెల 22న నాగర్‌కర్నూల్‌లో జరిగే సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొన్ని వెంకటేష్,రాష్ట్ర నాయకులు గంధం రాజా శేఖర్,జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గంధం రంజిత్ ,పెబ్బేరు మండల అధ్యక్షుడు యాపర్ల రామిరెడ్డి,టౌన్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి ,పెబ్బేరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారపోగు వెంకటేష్,టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పరశురామ్, శ్రీరంగాపురం ఎస్సీ సెల్ అధ్యక్షుడు రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు

- బెజవాడ రవిబాబు సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు



మధిర నవంబర్ 16(సికె న్యూస్)ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన పత్రికా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేస్తున్నాను .నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకువచ్చి, సమాజంలో చైతన్యం నింపుతూ, బాధితుల గొంతుకగా నిలుస్తున్న పాత్రికేయుల కృషి అమోఘం. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రతి జర్నలిస్టుకనాహృదయపూర్వక అభినందనలు.పత్రికా స్వేచ్ఛకు, నిజాయితీ గల జర్నలిజానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియజేస్తూ, మరోసారి జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు.

మధిర శివాలయంలో కార్తీక మాస అన్నదాన సేవకు నూతన దంపతుల శ్రీకారం



మధిర నవంబర్ 16(సికె న్యూస్)పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మధిర శివాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రముఖ వ్యాపారవేత్త రంగా హనుమంతు రావు కుమారుడు, కోడలు నూతన దంపతులు రంగా రాహుల్, అనూష ప్రారంభించారు. ఈ సందర్భంగా శివాలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం విశేషం. కార్తీక మాసంలో ఆధ్యాత్మిక సేవతో పాటు అన్నదాన కార్యక్రమానికి నూతన దంపతులు శ్రీకారం చుట్టడం పలువురి ప్రశంసలు అందుకుంది.

పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా పెన్షన్లు పెంచి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్..!!



సికె.న్యూస్. గుడిహత్నూర్:ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి పెన్షన్ లబ్ధిదారునికి నెలకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్ అందించాలని గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు డిమాండ్ చేశారు.ఈ రోజు గుడిహత్నూర్ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో నిర్వహించిన ఆసరా పెన్షన్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.!!

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో పేద, మధ్యతరగతి ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పెన్షన్ ఎంతో కీలకమైన ఆర్థిక ఆధారమని పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి పెన్షన్ లబ్ధిదారునికి రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 చొప్పున పెన్షన్ పెంచి అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పెన్షన్ లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.!!

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన....

సామ రూపేష్ రెడ్డి....



సికె.న్యూస్. అదిలాబాద్

హైదరాబాద్ లోని ఆయన నివాసంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డిని యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా సోమవారం భేటీ అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి గౌరవపూర్వకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ఆదిలాబాద్ నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు జరుగుతున్న రాజకీయ పరిణామాలు పార్టీ బలోపేతం యువజన కాంగ్రెస్ కార్యకలాపాలపై రాష్ట్ర అధ్యక్షుడితో విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలో యువతను రాజకీయాల్లో భాగస్వాములను చేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై కూడా అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం నిబద్ధతతో అంకితభావంతో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ ఎప్పటికైనా తగిన గుర్తింపు,అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ఎవరూ తొందరపడకుండా ఓపికతో పార్టీ కోసం పనిచేస్తూ ముందుకు సాగాలని సామ రూపేష్ రెడ్డికి సూచించారు.

ఇందిరమ్మ కుటుంబ పథకం అమలుపై అవగాహన సదస్సు,



- ప్రతి కుటుంబాన్ని ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంలో నమోదు చేయాలి.
- బోరజ్ తహసిల్దార్ రాథోడ్ బాబు సింగ్.

సికె.న్యూస్. అదిలాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఈనెల 19న ముఖ్యమంత్రి ప్రారంభించనున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం గ్రామంలోని ప్రతి కుటుంబానికి భీమ ప్రయోజనం లబ్ధి చేకూర్చేలా ప్రతి ఒక కుటుంబం నుంచి అర్హులైన ఒక్కరిని ఇందిరమ్మ కుటుంబ బీమా యోజన పథకం లో నమోదు చేయాలని బోరజ్ తహసిల్దార్ రాథోడ్ బాబు సింగ్ ఎంపీడీవో నారాయణ ఎంపీఓ రమేష్ ఏపీఎం మాధవ్ కోరారు.

సోమవారం మధ్యాహ్నం బోరజ్ మండలంలోని సిరసన్న గ్రామ రైతు వేదికలో ఇందిరమ్మ కుటుంబం భీమా పథకం అమలుపై మండలంలోని సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు ఐకెపి సీసీలకు వివోఏలకు ఫీల్డ్ అసిస్టెంట్లకు మెట్లకు జిపి కారో బార్లు కు ఇందిరమ్మ కుటుంబ భీమా యోజన పథకం అమలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బాబు సింగ్ మాట్లాడుతూ. ఇందిరమ్మ బీమా పథకం అమలు కావాలంటే స్థానికంగా ఉన్న సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు వార్డ్ మెంబర్లు గ్రామపంచాయతీ పరిధిలో పనిచేసే అధికారులు ఒకరితో ఒకరు సమన్వయం చేస్తూ గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని వయస్సు 18 నుంచి 59 సంవత్సరాలు లోపు నవంబర్ 19 1967కు నవంబర్ 18 2008 మధ్య వయసు పరిగణములో తీసుకొని కుటుంబంలో అర్హులైన వ్యక్తిని ఇందిరమ్మ కుటుంబ భీమా యోజన పథకంలో నమోదు అయ్యేవిధంగా కృషి చేయాలని అన్నారు. ముందు జాగ్రత్తగా గ్రామంలో ఈ పథకంపై విస్తృతంగా ప్రచారం చేయాలని పంచాయతీ కార్యదర్శులను సర్పంచ్లను కోరారు. ప్రొఫార్మర్ లో నింపే సమయంలో ఒకటికి రెండుసార్లు ఆధార్ కార్డు ప్రకారమే ఇన్సూరెన్స్ లో నమోదు చేస్తున్న కుటుంబ యజమాని పేర్లు ఎటువంటి తప్పులు జరగకుండా ఒకటింటికి రెండు సార్లు చూసి ఫామ్ నింపాలని అన్నారు. డాటా ఎంట్రీ చేసేటప్పుడు కూడా ఆపరేటర్లు ఎటువంటి తప్పులు జరగకుండా డాటా ఎంట్రీ చేసినప్పుడే. ప్రమాదవశాత్తు సహజ మరణం పొందితే సంబదితనామినికి భీమ డబ్బులు సకాలంలో అందుతాయని అన్నారు. ఇలా తప్పులు సమాచారం ఎంట్రీ చేస్తే రాస్తే లబ్ధిదారులకు భీమా సకాలంలో అందడం కష్టమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఇష్టపడి కష్టపడి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఐకేపీ సెర్ప్ ఏపీఎం మాధవ్ బివిజి రాంజీ ఏపీవో వినోద్ సర్పంచులు కార్యదర్శులు ఐకెపి సీసీలు వివోఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు గ్రామపంచాయతీ కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించిన బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్..!!



సికె.న్యూస్. నేరడిగొండ మహిళల ఆర్థిక స్వావలంబనకు, సంఘటిత శక్తికి మహిళా సమాఖ్య భవనాలు ఎంతగానో దోహదపడతాయని గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు అన్నారు.ఈ రోజు నేరడిగొండ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల బలోపేతానికి, మహిళల ఆర్థిక అభివృద్ధికి ఇలాంటి భవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.మహిళా సమాఖ్య సభ్యులు ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకుంటూ మహిళల ఐక్యత, అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, నాయకులు, సంబంధితశాఖ అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిరి చలమలో కార్తీక మాసం భక్తుల. సందడి



సికె.న్యూస్. ఇచ్ఛోడ:సిరి చలమ మల్లికార్జున ఆలయంలో కార్తీక మాసంలో భక్తుల సందడి నెలకొంది కార్తీక మాస శ్రావణ నక్షత్రం అన్న రోజు కోటి సోమ వారాల అంటారు శ్రావణ నక్షత్రం కలిసి వచ్చిన ఈరోజు ఉపవాసం చేస్తే కోటి సోమవారాల ఉపవాస ఫలితం దక్కుతుందని అందుకుగాను శివాలయాల్లో భక్తులు.కార్తీకమాసంలో దీపారాధన దీపా దానం సలగ్రామ పూజ వన సమారాధనలు ఈ మాసంలో ఆచరించదగా విధులు కార్తీక మాసంలో శ్రీ మహావిష్ణు చెరువులలో దిగుడుబావుల్లో పిల్ల కాలువలలో నివసిస్తాడు అందుకు గాని మాసంలో వాపి కూప తటకాదులతో స్థానం చేయడం కుదరదని పక్షంలో సూర్యోదయానికి ముందే మనం స్వామి దర్శనం చేసే నీటి గంగా జమున గోదావరి కృష్ణ కావేరి నర్మదా ప్రతిదీ సింధు మొదలైన నదులన్నిటికీ నీటిలో స్థానం చేస్తున్నట్లు భావించాలి ఈ మాసంలో ప్రతిరోజు పుణ్య ప్రధానమైనదే అయితే ఏ అతి నా ఏమి చేస్తే మంచిదో తెలుసుకొని దాని ప్రకారం ఆచరిస్తే మరిన్ని ఉన్నంత ఫలితాలు కలుగుతాయని నమ్మకం. అందుకుగాను ఇచ్ఛోడ మండలంలోని 12 కిలోమీటర్ల దూరంలో సిరిచెలిమ గ్రామ కలదు. గ్రామ సమీపంలో నిర్మించిన.చెరువు మధ్యలో వెలసిన మల్లికార్జున ఆలయంలో శివ దర్శనం చేసుకుంటే చేసిన పాపాలు మటుమాయమైతాయని కోరుకునే కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మక.. దీంతో.భక్తులు అక్కడికి చేరుకొని కార్తీక.సోమవారం వివిధ జిల్లాల నుండి వివిధ రాష్ట్రాల నుండి అక్కడి పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని ఉదయం చెరువు నీటిలో స్థానం చేసుకొని ఆ మల్లికార్జున ఆలయాల్లో పూజలు. నిర్వహించి.ఆ దేవుని దర్శించుకుని దీపారాధన చేశారు

చిన్నారులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు



మధిర నవంబర్ 16(సికె న్యూస్) కృష్ణాపురం గ్రామానికి చెందిన కర్నాటి శేషగిరిరావు రమా దంపతుల కుమార్తె అల్లుడు అయినా సూర్యదేవర మానస సూర్యదేవర లక్ష్మణ్ కుమార్ దంపతుల కుమారులు దినేష్ ధ్రువన్ పంచెల వేడుక సోమవారం మండల పరిధిలోని కృష్ణపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు భవిష్యత్తు చిన్నారులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సూర్యదేవర గోపి గ్రామస్తులు పాల్గొన్నారు

గురుకుల బాలుర కళాశాల వసతి గృహంలో మండల ప్రత్యేక అధికారి ఆకస్మిక తనిఖీ

పరిశుభ్రత, ఆహార నాణ్యతలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు -- ఎండీ సిరాజుద్దీన్ అహ్మద్



సీకే న్యూస్ ప్రతినిధి – – పనపర్తి

జిల్లా:మదనాపూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాల (జూజు) వసతి గృహాన్ని సోమవారం ఉదయం మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎండీ సిరాజుద్దీన్ అహ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంటగది, భోజనశాల, స్టోర్ రూమ్, వంట పాత్రలు, మరుగుదొడ్లు, స్నానపు గదులను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యత, కూరగాయల తాజాదనం, గడువు తేదీలు, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.

వంటగది, భోజనశాల పరిసరాల్లో పరిశుభ్రత లోపించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, శుభ్రమైన దుస్తులు ధరించాలని, విద్యార్థులకు భోజనానికి ముందు చేతులు కడుక్కోవడానికి సబ్బు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. తాజా కూరగాయలు, నాణ్యమైన ఆహార పదార్థాలతోనే వంట చేయాలని, విద్యార్థులకు వడ్డించే ముందు ఆహార నాణ్యతను సిబ్బంది పరిశీలించాలని సూచించారు.అదేవిధంగా విద్యార్థుల హాజరు ఆధారంగా ఆహార సరుకుల వినియోగ వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, మరుగుదొడ్లు, స్నానపు గదులను ప్రతిరోజూ శుభ్రం చేయించాలని, విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు వారితో కలిసి అల్పాహారం స్వీకరించారు. వసతి గృహంలో పరిశుభ్రత, ఆహార నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు చోటుచేసుకుంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్, వార్డెన్‌ను హెచ్చరించారు. తదుపరి తనిఖీ నాటికి వసతి గృహంలో పూర్తి స్థాయి పరిశుభ్రత ఉండాలని స్పష్టం చేశారు.

లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరు,

- మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి,
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,
- సర్పంచ్ ఆధ్వర్యంలో పెన్షన్ మంజూరు,



(సీ కే న్యూస్) చేగుంట /రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన నూతన పింఛన్ కార్యక్రమం చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన అర్హులైన వికలాంగుల వితంతుల నూతన పెన్షన్ మంజూరు దుబ్బాక నియోజకవర్గం, భూంపల్లి మండల కేంద్రంలో కొత్త పెన్షన్ల పంపిణీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పొలంపల్లి గ్రామానికి చెందినలబ్ధిదారులకు మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నూతన పెన్షన్ల పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా పొలంపల్లి సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి మాట్లాడుతూ, పోలంపల్లి గ్రామానికి చెందిన 5, గురు లబ్ధిదారులకు మంజూరు, అయ్యాయి మిగిలిన లబ్ధిదారులకు కూడా త్వరలోనే కొత్త పెన్షన్లు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలుపుతూ, గ్రామ అభివృద్ధికి సహకరించాలని మంత్రి, ఎమ్మెల్యేని కోరారు.నూతన పెన్షన్ మంజూరు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి గ్రామ ప్రజల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో చెన్నారెడ్డి, సెక్రెటరీ వెంకటేష్, సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్‌లో కొదుమూరు విద్యార్థుల విజయకేతనం -- ముగ్గురికి జాతీయ స్థాయికి ఎంపిక

- మండల క్రీడాకారులను ఘనంగా సన్మానించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి భట్టి నందిని



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :ఖమ్మం జిల్లా తరఫున రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ స్టేట్ మీట్‌లో చింతకాని మండలం, కొదుమూరు జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు పాల్గొని అద్భుతమైన క్రీడా ప్రతిభను కనబరిచారు.
ఈ పోటీలలో బాలికల విభాగం నుంచి వందనం గ్రామానికి చెందిన సారికా రెడ్డి, బాలుర విభాగం నుంచి రాఘవాపురం కాలనీకి చెందిన గౌరీ శంకర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా జూనియర్ అండర్-14 విభాగంలో కొదుమూరు గ్రామానికి చెందిన మల్లెబోయిన బిందు జాతీయ స్థాయికి ఎంపికై పాఠశాలకు, గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి భట్టి నందిని మండల క్రీడాకారులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి లాసది రామారావు పాల్గొన్నారు. విద్యార్థులకు క్రీడా శిక్షణ అందించి ఈ విజయానికి కృషి చేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చల్లమల్ల కృష్ణయ్య ని, జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దునక వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ సుగంధరాణి , కొదుమూరు గ్రామ సర్పంచ్ భయ్యా నాగరాణి విద్యార్థులను, పీడీ చల్లమల్ల కృష్ణయ్య గారిని ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపిక కావడం చింతకాని మండలానికి గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఖమ్మం జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

మాటూరులో వ్యవసాయ మోటర్ల వైర్లు, పైపుల చోరీలు.. రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దొంగలు!

మధిర నవంబర్ 16(సికె న్యూస్)



ఖమ్మం జిల్లా మధిర మండలం మాటూరు గ్రామంలో వ్యవసాయ పొలాల్లో చోరీలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.వ్యవసాయానికి వినియోగించే విద్యుత్ మోటర్లకు సంబంధించిన వైర్లను గుర్తుతెలియని దొంగలు కట్ చేసి ఎత్తుకెళ్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోటర్లతో పాటుపైపులుకూడాఅపహరణకు గురవుతున్నాయని వాపోతున్నారుఇప్పటికే ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక పంటల సాగుపై ఆందోళన చెందుతున్న రైతులకు ఈ చోరీలు మరింత భారంగా మారాయి.రాత్రివేళ పొలాలకు వెళ్లాలంటేనే రైతులు భయపడే పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో పోలీసులు స్పందించి గ్రామ పరిధిలో రాత్రి వేళల్లో నైట్ బీట్నిర్వహించాలని, వ్యవసాయ పొలాల వద్ద ఇటువంటి చోరీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మాటూరు గ్రామ రైతులు పోలీసులను విజ్ఞప్తి చేస్తున్నారు.రైతుల కష్టాలను గుర్తించి పోలీసులు తక్షణమే స్పందించాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

బాధితుల పక్షాన పోలీసు వ్యవస్థ ఉండాలి

- బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించి పోలీసులపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలి
- పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా 26 ప్రజా ఫిర్యాదుల స్వీకరణ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



సికె.న్యూస్. ప్రతినిధి..ఆదిలాబాద్ ఆదిలాబాద్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 26 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకురాగా, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, బాధితుల సమస్యలపై సత్వరమే దర్యాప్తు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలబడుతుందని, ప్రజలకు న్యాయం అందించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం ఉన్నా 8712659973 నంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, సిబ్బంది లిఖిత, సునీల్, వామన్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



- అత్యాశకు పోతే సైబర్ మోసాలకు గురయ్యే ప్రమాదం
- సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలి
- సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలి
- 300 మంది విద్యార్థులతో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం
- విద్యార్థులతో సైబర్ నేరాలపై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ
- విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి
- భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగాలి -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్
విద్యార్థులు అన్ని రకాల సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్‌లో గల ఐటీఐ కళాశాలలో 300 మంది విద్యార్థులతో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి సైబర్ నేరాలపై అవగాహన కల్పించే పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని, గుర్తుతెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు, మెసేజ్‌లు, లింకులు, ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యాశకు గురై తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని, అధిక లాభాలు వస్తాయని చెప్పే ఆఫర్లను నమ్మి సైబర్ మోసాలకు గురికావద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు వివిధ ప్రాంతాల నుంచి, కొన్ని సందర్భాల్లో విదేశాల నుంచి కూడా నేరాలకు పాల్పడుతున్నారని, వారి పట్ల అప్రమత్తతతో పాటు అవగాహన కలిగి ఉండటం ద్వారా సైబర్ మోసాలను అడ్డుకోవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కేవైసీ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఫేక్ బాబా పేరుతో ఆధ్యాత్మిక మోసాలు, సోషల్ మీడియా ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, మ్యాట్రిమోనీ ఫ్రాడ్, నకిలీ లింకులు, మెసేజ్‌ల ద్వారా జరిగే మోసాలు, ఓటీపీ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, మ్యూల్ అకౌంట్స్ వంటి సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించి ప్రమాదాల నివారణకు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు తమ భవిష్యత్తుపై స్పష్టమైన నిర్దేశాలతో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, వాటి సాధనకు క్రమశిక్షణతో కృషి చేస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపిఎస్, సీఐ ఎం. ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. శ్రీనివాస్, ణ4జ ఏఎస్ఐ సురేందర్, పోలీసు సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి జన్మదిన వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు ...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా అనంత ఫంక్షన్ హాల్ నందు సీనియర్ నాయకులు సంగాల నర్సింహాలు మనవడు మొదటి జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి లి పాల్గొని కేక్ కట్ చేసి చిన్నారికి కేకు తినిపించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది.ఎమ్మెల్యే తనయుడు వెంట ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జి. వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్స్ తుమ్మల నరసింహులు యాదవ్, మురళి, నరహరి గౌడ్, శ్రీను ముదిరాజ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఆలయం కమిటీ ఛైర్మెన్ సతీష్ నాయకులు ఆనంద్ వంట భాస్కర్, దౌలన్న, గంగాధర్ గౌడ్,శేఖర్ రెడ్డి, రామాంజనేయులు, ధర్మనాయుడు, వీరేష్, కిట్టు నాగార్జున, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చదరంగ పోటీలకు చేగుంట మోడల్ పాఠశాల విద్యార్థిని ఎంపిక,

బహుమతిని అందజేసిన, ప్రిన్సిపల్ చంద్రకళ



సీ కే న్యూస్ చేగుంట / చేగుంట: 70వ ఎస్ఎస్‌జీ అండర్-17 క్రీడల్లో భాగంగా గాజ్వేల్ పట్టణం లొ నిర్వహించిన రాష్ట్రస్థాయి చదరంగ పోటీలకు చేగుంట ఆదర్శ పాఠశాల విద్యార్థిని కే. తేజస్విని ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, వ్యాయామ ఉపాధ్యాయుడు గాండ్ల దిలీప్‌తో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తేజస్వినిని అభినందిస్తూ, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి కళాశాల కు , మండలనికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థినిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.

చింతకాని మండలంలో అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం భక్తి శ్రద్ధలతో, ఘనంగా జరిగింది.
ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క విచ్చేసి, స్వాములను ఆశీర్వదించి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ , చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధి కూరపాటి కిషోర్ , చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్ గారు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మడుపల్లి భాస్కర్ , పార్టీ కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. నరసింహాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీ నాటు రాయి వెంకట్రావు స్వామి వారి దీవెనలతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాము.స్వామియే శరణం అయ్యప్ప

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకంఇందిరమ్మ

- సొంతింటికలలోసహకారంశీ ఇందిరమ్మ ప్రభుత్వం
- జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామంజిగౌడ్



సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న రాయినిగూడెం గ్రామంలో పేదోడు సొంతింటి కలకు నూతన రూపం నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇల్ల పతకంసొంత ఇల్లు అనేది ప్రతి పేద వాడి కుటుంబ జీవితకాల స్వప్నం ఆ స్వప్నాన్ని నిజం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటి కలను సహకారం చేసే కార్యక్రమం కొనసాగుతోంది
ఇల్లు కట్టుకోవాలని ఆశకు భరోసాప్రతికుటుంబాలకఆత్మగౌరవంతో కూడిన జీవితం రాబోవు తరాలకు భద్రతమైన భవిష్యత్తు ఇందిరమ్మ ఇల్లు కేవలం నాలుగు గోడలు కాదు ఒక పేద కుటుంబ జీవితంలో కొత్త ఆశలు కొత్త ఆనందాన్ని నింపే సొంత గూడు
ప్రజా సంక్షేమం ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా గృహ నిర్మాణానికి చేయిత అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు ఇందిరమ్మ ఇళ్లలో పతి పేద కుటుంబానికి సొంతింటి చిరునామా అదే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ యోగి గ్రామ కార్యదర్శి సునీత మెంబర్స్ గుండు ఉషా నరసింహ గుండు లక్ష్మమ్మ గురవయ్య ఇల్లు కట్టుకునే లబ్ధిదారుడు పగిల్లా ఎలేంద్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత..
ఇద్దరితోనే 80 మంది విద్యార్థులకు బోధన!

ఉపాధ్యాయులను వెంటనే నియమించాలి.. కలెక్టర్‌ను ఆశ్రయించిన విద్యార్థులు, తల్లిదండ్రులు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలంలోని కురవపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల చదువులు దెబ్బతింటున్నాయి. 8వ తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో ప్రస్తుతం 80 మంది విద్యార్థులకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులే విద్యాబోధన చేస్తున్నారు. గతంలో 150 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులకు పూర్తిస్థాయిలో బోధన అందడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై పలుమార్లు విద్యాశాఖ అధికారులకు విన్నవించినా పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. దీంతో సోమవారం నిర్వహించిన పిల్లల ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు వచ్చారు.ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ప్రభుత్వం ప్రచారం చేస్తుండగా, మరోవైపు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను ఎందుకు పరిష్కరించడం లేదని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి కురవపల్లి ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన ఉపాధ్యాయులను వెంటనే నియమించాలని కోరుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్యాబోధన అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నూతన ఆధునిక వైద్య సదుపాయాలతో జయ ప్రజా హాస్పిటల్ ప్రారంభం...

- **ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు, ఇండియన్ రెడ్ క్రాస్ సాసైటీ జిల్లా చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి...**



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ సమీపంలో నూతన ఆధునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసిన జయ ప్రజా హాస్పిటల్ (జ్రూఎ) ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించారు.హాస్పిటల్ నిర్వహణ కమిటీ సభ్యులు డాక్టర్ కె. మోహన్ రావు, కరాటే మాస్టర్ కె. శ్రీహరి గార్ల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వహణ కమిటీ సభ్యులు అతిథులకు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం జయ ప్రజా హాస్పిటల్ నిర్వహణ కమిటీ సభ్యులను సంగాల అయ్యపు రెడ్డి అభినందించారు. నూతన ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన హాస్పిటల్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఆధునిక వైద్య సదుపాయాలతో హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, పరిసర ప్రాంతాల పేద మరియు సామాన్య ప్రజలు ఈ వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ జయ ప్రజా హాస్పిటల్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు...ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ సిటిజన్స్ నాయకులు కె.మోహన్ రావు , మాజీ కౌన్సిలర్ భీంసేన్ రావు, కరాటే మాస్టర్ పి.శ్రీనివాసులు శెట్టి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు...

ఘనంగా స్వర్గీయ కుంభం రమణారెడ్డి వర్ధంతి వేడుకలు

- **40 సంవత్సరాల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ విశేష సేవలందించిన మహనీయుడు -- నాయకులు**



సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు । నవంబర్ 16:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ కుంభం రమణారెడ్డి వర్ధంతి వేడుకలను ఆదివారం అభిమానులు, నాయకులు, బంధుమిత్రుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు మాట్లాడుతూ.. కుంభం రమణారెడ్డి సుమారు 40 సంవత్సరాల పాటు వలిగొండ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో విశేష కృషి చేశారని కొనియాడారు. గ్రామ సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, సమితి ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకుడని అన్నారు.ఈ కార్యక్రమంలో వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపి రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తిని సహదేవు, పట్టణ అధ్యక్షులు జానకిరాములు ఆధ్వర్యంలో మండల, జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని స్వర్గీయ కుంభం రమణారెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

పారిశుద్ధ్య కార్మికుడిపై దాడి చేసిన నర్సిరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి

కులం పేరుతో దూషించి దాడి చేయడం అమానుషం -- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు జమ్మిచేడు కార్తీక్

జిల్లా కలెక్టర్‌కు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :జోగులాంబ గద్వాల జిల్లా, కేటీ దొడ్డి మండలం పోగుంట గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న తిమ్మప్పపై దాడి చేసి, కులం పేరుతో దూషించిన నర్సిరెడ్డి అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు జమ్మిచేడు కార్తీక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ.. నవంబర్ 15వ తేదీ ఆదివారం తెల్లవారుజామున సుమారు 4:30 గంటల సమయంలో గ్రామంలో నీటి సరఫరా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు తిమ్మప్పను నర్సిరెడ్డి అనే వ్యక్తి అడ్డుకుని అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, కులం పేరుతో అవమానిస్తూ దాడి చేసినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. ఈ దాడిలో తిమ్మప్ప చెవి నుంచి రక్తస్రావం జరిగి, సుమారు ఐదు నిమిషాల పాటు స్పృహ కోల్పోయినట్లు వివరించారు.
గ్రామ ప్రజలకు సేవలందిస్తూ విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులపై దాడులు చేయడం, కులం పేరుతో దూషించడం, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించడం దారుణమని అన్నారు. కార్మికులు ఆత్మగౌరవంతో, ఎలాంటి భయాందోళనలు లేకుండా విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.
1. పారిశుద్ధ్య కార్మికుడు తిమ్మప్పపై దాడి చేసిన నర్సిరెడ్డిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
2. కులం పేరుతో దూషించిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలి.
3. బాధిత కార్మికుడికి న్యాయం చేసి రక్షణ కల్పించాలి.
4. గ్రామపంచాయతీ కార్మికులను బెదిరిస్తూ విధులకు ఆటంకం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలి.
5. కార్మికుల విధుల నిర్వహణలో అనవసర జోక్యాన్ని అరికట్టాలి. ఈ కార్యక్రమంలో కొండాపురం నర్సింలు తిమ్మప్ప కర్ణప్ప పరమేశు భజరప్ప తదితరులు పాల్గొన్నారు
కార్మికుల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఐఎఫ్‌టీయూ నిరంతరం పోరాడుతుందని జమ్మిచేడు కార్తీక్ స్పష్టం చేశారు.

కొత్తూర్‌లో ఈగల్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో పోలీసుల సంయుక్త తనిఖీలు

- **కమల ఫుడ్, సుప్రీమ్ పైప్, కరాచీ కంపెనీల్లో విస్తృతంగా సోదాలు**
- **500 మంది వలస కార్మికులకు మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన**



షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ సికే న్యూస్ ప్రతినిధి నవంబర్ 16 :కొత్తూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తీగాపూర్ గ్రామంలో ఉన్న కమల ఫుడ్ కంపెనీ, సుప్రీమ్ పైప్, కరాచీ కంపెనీలలో సోమవారం పోలీసులు ఈగల్ టీమ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. కొత్తూర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ బి. నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టారు.కంపెనీల్లో పనిచేస్తున్న వలస కార్మికులు నివసించే బ్యారక్‌లతో పాటు కంపెనీ ప్రాంగణంలోని వివిధ ప్రాంతాల్లో గంజాయి, ఇతర నిషేధిత మాదకద్రవ్యాలు అక్రమంగా నిల్వ ఉంచారా అనే కోణంలో డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.అనంతరం ఆయా కంపెనీల్లో పనిచేస్తున్న సుమారు 500 మంది వలస కార్మికులు, ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, పోక్సో చట్టం, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, వాటి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ ఉపయోగించాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చిన్నారుల రక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా నేరపూరిత కార్యకలాపాలు గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఇన్‌స్పెక్టర్ బి. నాగార్జున రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పొందిన అవగాహనను తోటి కార్మికులు, కుటుంబ సభ్యులు, ఇతర ప్రజలకు కూడా తెలియజేసి నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

గట్ల ఖానాపూర్ గ్రామస్థులు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

60 రోజుల పాటు గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించి అర్హులకు న్యాయ సహాయం -- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎ. బాలయ్య



సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా:వనపర్తి జిల్లా గట్ల ఖానాపూర్ గ్రామస్థులు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎ. బాలయ్య కోరారు.
సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గట్ల ఖానాపూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా నుంచి ఒక మారుమూల గ్రామాన్ని ఎంపిక చేసి 60 రోజుల పాటు ఉచిత న్యాయ సేవలు అందించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో భాగంగా గట్ల ఖానాపూర్ గ్రామంలో ఇంటింటా డోర్ టు డోర్ సర్వే నిర్వహించి, అర్హులైన వారికి పెన్షన్లు, లేబర్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారి సమస్యలను గుర్తించి న్యాయపరమైన సహాయం అందించనున్నట్లు వివరించారు. గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉన్నా ఉచిత సహాయం కోసం నల్సా (హీఱూూూ) హెల్ప్‌లైన్ నంబర్ 15100ను సంప్రదించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ డి. కృష్ణయ్య, మండల తహసీల్దార్ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి శరత్ చంద్ర, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పారా లీగల్ వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మొక్క జొన్నలు కొనుగోలు చేసి రైతులకు డబ్బులు చెల్లించకుండా మోసం చేసిన వ్యక్తిపై కేసు, అరెస్ట్



వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసి రైతులకు బకాయిలు ఎగ్గొట్టిన నిందితుడు

ఐదుగురు రైతులకు సుమారు రూ.7.70 లక్షల మేర మోసం చేసినట్లు ఫిర్యాదు

బకాయిలు చెల్లించకుండా ఐదు నెలలుగా కాలయాపన

ఇచ్చోడ ఎస్హెచ్ఓ వి. ప్రవీణ్ కుమార్

సికె.న్యూస్. ఇ.చ్చోడ

ఇచ్చోడ మండలం ఆడేగాం–కె గ్రామానికి చెందిన రైతులను మొక్క జొన్నలు కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకుండా మోసం చేసిన వ్యక్తిపై ఇచ్చోడ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది. నిందితుడు ఎం.డి. ముజాహిద్ రైతుల వద్ద మొక్క జొన్నలు కొనుగోలు చేసి కొంత నగదు చెల్లించి, మిగిలిన బకాయిలను చెల్లించకుండా ఐదు నెలలుగా కాలయాపన చేస్తున్నట్లు ఫిర్యాదు అందింది. బాధిత రైతు అరుగుల సాయికృష్ణ తనకు రావాల్సిన రూ.68,562 చెల్లించకుండా మోసం చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా మరికొందరు రైతులైన తుమ్ముల సుధాకర్ రెడ్డి రూ.1,40,000, తొర్తి నరేష్ రూ.80,000, బొబ్బెల్లి శాంతికుమార్ రూ.1,50,000, శ్రీపల్లి శ్రీనివాస్ రూ.2,00,000, కల్లెం రవీందర్ రెడ్డి రూ.2,00,000 మేర మోసపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.
ఈ ఘటనపై ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 453/2026, సెక్షన్ 318(4) బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు, ఈరోజు నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు ఇచ్చోడ ఎస్హెచ్ఓ వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు.
నిందితుడి వివరాలు:
ఎం.డి. ముజాహిద్ (33), ం/శీ ఎం.డి. అక్తర్ అహ్మద్, మాధాపూర్ గ్రామం, ఇచ్చోడ మండలం, ప్రస్తుతం ఇస్లాంపుర కాలనీ, ఇచ్చోడ.

జాతీయస్థాయి మధిర బాలోత్సవ్‌లో న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ..
9 బహుమతులు కైవసం!



ఖమ్మం, నవంబర్ 16(సి కె న్యూస్ ప్రతినిధి) : విద్యార్థుల్లో కళా, సాంస్కృతిక రంగాల పట్ల ఆసక్తిని, అభిరుచిని పెంపొందించడంతో పాటు వారిలోని సృజనాత్మక ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో నిర్వహించిన జాతీయస్థాయి మధిర బాలోత్సవ్ లో న్యూ విజన్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం తొమ్మిది బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి. అబాద్ అలీ తెలిపారు.నవంబర్ 14, 15 తేదీల్లో మధిరలో నిర్వహించిన బాలోత్సవ్ లో భరతనాట్యం సీనియర్స్ విభాగం నుండి డి. భాగ్యశాన్వి ప్రథమ బహుమతి, ఎం. సహస్ర ద్వితీయ బహుమతి సాధించారు. కూచిపూడి సీనియర్స్ విభాగంలో బి. అనన్య ప్రథమ బహుమతి గెలుచుకుంది. జానపద సోలో సీనియర్స్ విభాగంలో పి. లాస్య ద్వితీయ, బి. అనన్య తృతీయ బహుమతులు సాధించగా, జూనియర్స్ విభాగంలో సి.హెచ్. క్షేత్ర తృతీయ బహుమతి పొందింది. మరో సోలో విభాగంలో పి. భవాని, సి.హెచ్. క్షేత్ర తృతీయ బహుమతులు సాధించారు. జానపద నృత్యం గ్రూప్ విభాగంలో కె. హర్షిత అండ్ టీమ్ తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు.అదేవిధంగా స్కేటింగ్ విభాగంలో ఎం.డి. డియాన్ రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు.ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సి.హెచ్. కార్తీక్, పి. స్ఫూర్తి, ప్రిన్సిపాల్ ఎం.డి. అబాద్ అలీ, సహాయక ఉపాధ్యాయులు భవాని, సతీష్ తదితరులు అభినందించారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ప్రాథమిక పాఠశాలలోనూతన గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

గ్రామసామాజికవేత్త నరేందర్ నాయక్



గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు

గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండా గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉన్న శిథిలావస్థకు చేరిన రేకుల భవనం కూలగొట్టి నూతనంగా గ్రంథాలయం ఏర్పాటు చేయాలని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో కార్యక్రమంలో మండల ఎంపీడీవో వనజ మరియు ఎంఈఓ చత్రునాయక్ వినతి పత్రం అందజేయడం జరిగింది గ్రామంలో చాలామంది నిరుద్యోగులు గ్రంథాలయం లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే శిథిలాస్తులు చేరిన భవనాన్ని కూల్చివేసి నూతన గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వారు కోరారు

మల్లారెడ్డి గూడాపై గూడూరు గ్రామము విజయభేరి.. సిల్వర్ కప్ కైవసం

- 6 పరుగుల తేడాతో గూడురు ఘనవిజయం సాధించింది
- 24 గ్రామాల జట్ల మధ్య జరిగిన టోర్నీలో ఛాంపియన్‌గా గూడూరు జట్టు
- విజేతలకు గ్రామంలో ఘన స్వాగతం.. డప్పు వాయిద్యాలతో భారీ ర్యాలీ



షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు సికే న్యూస్ ప్రతినిధి నవంబర్16: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం పరిధిలోని వెంకపల్లి ఎం.వి.ఆర్ గార్డెన్‌లో గత కొన్ని రోజులుగా ఉత్కంఠభరితంగా సాగిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ముగిసింది. చుట్టుపక్కల 24 గ్రామాలకు చెందిన జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌లో గూడూరు గ్రామ క్రికెట్ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో మల్లారెడ్డి గూడా జట్టుపై 6 పరుగుల తేడాతో ఉత్కంఠభరిత విజయం సాధించి సిల్వర్ కప్‌ను కైవసం చేసుకుంది.

ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన గూడూరు జట్టు తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 156 పరుగులు సాధించింది. అనంతరం 157 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన మల్లారెడ్డి గూడా జట్టును గూడూరు బౌలర్లు సమర్థవంతంగా కట్టడి చేశారు. చివరి ఓవర్, చివరి బంతి వరకు నువ్వా నేనా అన్నట్లు సాగిన పోరులో గూడూరు జట్టు 6 పరుగుల తేడాతో విజయం సాధించింది.ఈ విజయానికి గూడూరు జట్టు కెప్టెన్ అలీ భాయ్ నాయకత్వం కీలకంగా నిలిచింది. సమయోచిత నిర్ణయాలు, బౌలర్లను సమర్థవంతంగా వినియోగించుకోవడం జట్టు విజయానికి దోహదపడ్డాయి. జట్టులోని ప్రతి ఆటగాడు సమష్టిగా రాణించి గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారు.

విజేత గూడూరు జట్టు సభ్యులు:లి అలీ భాయ్ (కెప్టెన్), సలీం బాయ్, అభి, జయ్ రెడ్డి, అరవింద్ గౌడ్, శ్రీధర్, నరేందర్ రెడ్డి, గణేష్, బన్నీ, బాలు, క్రాంతి, జూన్, సుధాకర్ రెడ్డి, కుమార్.

గ్రామంలో ఘన స్వాగతంలి

టోర్నమెంట్‌లో విజయం సాధించి గ్రామానికి చేరుకున్న గూడూరు జట్టుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మెయిన్ రోడ్డుపై డప్పు వాయిద్యాలు, కేరింతలు, యువత ఉత్సాహంతో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా మాట్లాడుతూ.. 24 గ్రామాల జట్ల మధ్య జరిగిన పోటీలో గూడూరు యువకులు అద్భుత ప్రతిభ కనబరిచి 6 పరుగుల తేడాతో కప్ గెలుచుకోవడం గ్రామానికి ఎంతో గర్వకారణమన్నారు. ఈ విజయం యువతలోని ఐకమత్యం, క్రమశిక్షణ, పట్టుదలకు నిదర్శనమని కొనియాడారు.

యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని తెలిపారు. క్రికెట్ వంటి క్రీడలు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, ఓటమిని తట్టుకునే ధైర్యాన్ని నేర్పుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ యువకులు ఇలాంటి విజయాలు సాధించి గ్రామానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామ పంచాయతీ తరపున యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ విజయోత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేత జట్టును అభినందించారు.

నిబంధనలకు విరుద్ధంగా ఉంటే మీనాక్షి ఎంటర్ప్రైజెస్‌ను సీజ్ చేయాలి

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మల్లాపూర్ తాండ గ్రామస్తుల వినతిపత్రం
- పూర్తిస్థాయి విచారణ చేపట్టి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు



షాద్ నగర్ నియోజకవర్గంలో కొత్తూరు పీకే న్యూస్ ప్రతినిధి నవంబర్ 16: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న మీనాక్షి ఎంటర్ప్రైజెస్ ప్లాస్టిక్ కంపెనీపై పూర్తిస్థాయి విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తేలితే వెంటనే కంపెనీని సీజ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు కంపెనీ కార్యకలాపాల వల్ల ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కంపెనీ నిర్వహణపై సమగ్ర విచారణ జరిపి, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్రామస్తుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే కొత్తూరు మండల తహసీల్దార్‌తో పాటు షాద్‌నగర్ వ్యవసాయ శాఖ అధికారులను పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. కంపెనీకి సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, విచారణ నివేదిక ఆధారంగా నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ తాలూకా అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, వార్డు సభ్యులు శంకర్ నాయక్, సునీతా మహేందర్ నాయక్, అంజలి నారాయణ, గ్రామ పెద్దలు గోపాల్ నాయక్, బిక్య నాయక్, రెడ్యా నాయక్, రాము నాయక్, దసరత్ నాయక్, పీరియా నాయక్, రాజు నాయక్, సోమ్లా నాయక్, చిన్నా నాయక్, సంతోష్ నాయక్, విష్ణు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నాగులవంచ జూనియర్ కళాశాలలో యం.ఎస్.ఎఫ్ మండల కమిటీ ఎన్నిక





సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి :ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగలవంచ జూనియర్ కళాశాల నందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారపోగు నాగేంద్రబాబు అధ్యక్షతన ఈరోజు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎమ్మెస్ ఎఫ్) మండల కమిటీని ఎన్నుకోవటం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెస్ ఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి సునీల్ మండల ఇన్చార్జి పగిడిపల్లి రవీంద్ర మాదిగలు మాట్లాడుతూ

కృష్ణ మాదిగ గారు తన జీవితాంతం పోరాడి 32 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ద్వారా సాధించి పెట్టిన వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకోవాలని

భవిష్యత్తు రోజుల్లో అన్ని అణగారిన కులాల విద్యార్థులకు, యువతకు ఆదర్శవంతంగా నిలబడాలని గొప్ప ఆలోచనలతో భవిష్యత్తు సమాజాన్ని నిర్మించాలని సబ్బండ పేద వర్గాల సమస్యలపై మల్లి పెరగని పోరాటాలకై గొంతు ఎత్తాలని పిలుపునిచ్చారు..

ఎన్నిక ప్రక్రియలో భాగంగా మండల అధ్యక్షుడిగా పిడియాల విజయ్ ను కమిటీ సభ్యులుగా చిట్టిపోగు రాజు, కొమ్మ అజయ్, నారాపోగు నరసింహారావు, కర్ని మల్లయ్య, నిమ్మకాయల గోపీచంద్, దర్శ సాత్విక్, అన్నపాక సతీష్ కుమార్, పుస్తకల ప్రవళిక ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిర్రా ఉపేందర్,చాట్ల రాజేష్, బలవంతపు రాజు, వేల్పుల హరికృష్ణ, కుక్కల దిలీప్ కుమార్, జల్లపల్లి మధు మరియు మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ం

శెట్టి శ్రీకాంత్,శెట్టి సతీష్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం





-ట్రాన్స్‌ఫర్మేషనల్ లీడర్‌షిప్ విభాగంలో ప్రతిష్టాత్మక పురస్కారం
-అన్నదమ్ములు శెట్టి సతీష్, శెట్టి శ్రీకాంత్‌లకు శ్రేయోభిలాషుల అభినందనలు

సి కే న్యూస్ నవంబర్ 16.:హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలోశెట్టి శ్రీకాంత్, శెట్టి సతీష్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. మనం ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఇంక్ ఇండియా, గుడ్ సమారిటన్ థియోలాజికల్ సెమినరీ లిమిటెడ్, నైజీరియా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని అందజేశారు.

ట్రాన్స్‌ఫర్మేషనల్ లీడర్‌షిప్ విభాగంలో విశేష సేవలు, నాయకత్వ లక్షణాలను గుర్తిస్తూ గౌరవ డాక్టరేట్ విశిష్ట గౌరవ డాక్టరేట్ (గౌరవార్థం ప్రదానం చేసిన డాక్టరేట్) అందించడం విశేషం.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు శెట్టి శ్రీకాంత్, సతీష్‌కు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకోవడంపై కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా శెట్టి సతీష్‌తో పాటు ఆయన సోదరుడు శెట్టి శ్రీకాంత్‌కు పలువురు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ గౌరవ పురస్కారం వారి కుటుంబానికి గర్వకారణంగా నిలిచిందని శ్రేయోభిలాషులు పేర్కొన్నారు.

బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.నాగులవంచ: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్‌కే ఆయూబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బాలల హక్కులు, బాలికల రక్షణ, విద్యా ప్రాముఖ్యత, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కళాశాల పేరెంట్స్ అండ్ కల్చరల్ ఇన్‌చార్జి ఐ. కృష్ణార్జునరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాలల హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా బాలికలు తమ హక్కులు, బాధ్యతలు, రక్షణకు సంబంధించిన అంశాలను తెలుసుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఆడపిల్లకు విద్య ఎంతో అవసరమని, తల్లిదండ్రులు బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బాల్య వివాహాలను అరికట్టి బాలికలకు ఉన్నత విద్యను అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్‌కే ఆయూబ్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు తమ హక్కుల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులు బాలల హక్కులకు సంబంధించిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ నాగులవంచ ప్రధాన రహదారిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ద్వారా గ్రామ ప్రజలకు బాలల హక్కులు, బాలికల విద్య, బాల్య వివాహాల నిర్మూలనపై సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు అల్లూ విజయ్, అధ్యాపకులు చి. శ్రీనివాస్, రాంబాబు, ఇలేశ్వర్, ఫరీనా ఖాన్, వెంకటరెడ్డి, ఉష తదితర అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మా పై కక్ష గట్టారు... మా పొట్టమీద కొట్టారు!

జ్యూస్ పాయింట్ డబ్బా కూల్చివేత తో రోడ్డున పడ్డ కుటుంబం
మంత్రి గారు మేరే మాకు దిక్కు
బాధితుల ఆందోళన



సి కె న్యూస్ ప్రతినిది శ్రీదేవి ఖమ్మం నగరంలోని 42వ డివిజన్లో నివసించే రేగుల రాంబాబు, అమల దంపతులు పాత చేపల మార్కెట్ సమీపంలో గత పది ఏళ్లుగా చిన్న డబ్బా ఏర్పాటు చేసుకొని జ్యూస్ పాయింట్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఆ డబ్బాను కొంతమంది తమపై కక్షగట్టి మున్సిపల్ అధికారులతో కలిసి తొలగించాలని ఆరోపించారు. వివరాలు వారి మాటల్లోనే... మునిసిపల్ సిబ్బంది కానీ అధికారులు కానీ ముందస్తుగా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, పాత బస్టాండ్ దగ్గర నుంచి జెడ్పీ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్పాతులను యతేచగా ఆక్రమించుకున్న వారిని ఏమీ చేయడం లేదని, చిన్నపాటి డబ్బాను అది కూడా ఎవరికి ఆటంకం లేని ప్రదేశంలో ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న తమపై కావాలనే కక్షగట్టి తొలగించాలని కన్నీటి పర్యంతమయ్యారు. తమకు న్యాయం చేయాలని మున్సిపల్ కమిషనర్ను కలిసేందుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

పువ్వాడ ఉదయ్ నగర్ కార్యదర్శి మహేష్ పై పలు ఆరోపణలు

కలక్టరేట్ లో ఫిర్యాదు



సి కె న్యూస్ ప్రతినిది శ్రీదేవి ఖమ్మం, నవంబర్ 16 : పువ్వాడ ఉదయ నగర్ కార్యదర్శి మహేష్ పై సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలు ఆరోపణలు చేస్తూ, ముగ్గురు బాధితులు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసు రెడ్డి కు ఇచ్చిన ఫిర్యాదులో ... తాను ఒంటరి మహిళలను తనకు 2017 లో ప్రభుత్వం ఇంటి స్థలం మంజూరు చేయగా ఆ స్థలంలోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు అనుమతి, అదేవిధంగా ఇంటి నెంబర్ కూడా తన ప్లాటుకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇదిలా ఉండగా తనకు ఏమాత్రం సంబంధం లేని 193 నెంబరు గల ప్లాటును తాను ఆక్రమించి నట్లుగా పువ్వాడ ఉదయ నగర్ గ్రామ కార్యదర్శి మహేష్ తప్పుడు నివేదికను సమర్పించాలని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా ఇటువంటి తప్పుడు నివేదికను పలు వాట్సాప్ గ్రూప్ లలో ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నటువంటి మహేష్ ఫార్వర్డ్ చేయటం , మహిళగా తనను చిన్నచూపు చూడటంతో పాటు తనకు ఏమి చేయగలుగుతారు అనే అహంభావంతో ప్రవర్తించినట్లు తన ఫిర్యాదులో ఆమె ఆరోపించారు. ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో, మండల తాసిల్దార్ , ఎంపీడీవో లకు ఫిర్యాదు చేసామన్నారు. సదరు కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని మండలాధికారులకు ఫిర్యాదు చేయగా వారు కార్యదర్శి మహేష్ నుండి వివరణ తీసుకొని, మండల అధికారులు ఆ వివరణ పట్ల సంతృప్తి చెంది , మిన్న కుండిపోయారని ఆమె తన ఫిర్యాదులో విమర్శించారు. తనపై కక్షపూరితకంగా టార్గెట్ చేస్తూ వ్యక్తిగతంగా నా పరువు ప్రతిష్ట లకు భంగం కలిగించిన పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ పై శాఖపరమైన చర్యలు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా తన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. పువ్వాడ ఉదయ్ నగర్ పంచాయతీ కార్యదర్శి మహేష్ నివేదికను అనుసరించి, రఘునాధపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి అశోక్ కుమార్ , ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తును రద్దు చేస్తున్నట్లు నోటీస్ పంపడం సమంజసంగా లేదని భూక్య నాగేంద్ర తన ఫిర్యాదులో పేర్కొంటూ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. తనకు మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు మంజూరు కాగా తన ఇల్లు కూల్చివేత ఉదంతం , కొంత ఆర్థిక సమస్యలు వల్ల నాడు ఇల్లు కట్టుకోలేక రెండవ విడతలో కట్టుకుందామని దరఖాస్తు సమర్పిస్తే దానిని రద్దు చేశారని తన ఫిర్యాదులో ఆమె వివరించారు. తనపై కక్షగట్టి కార్యదర్శి తాను ఇక్కడ నివసించడం లేదని, నాకు ఎక్కడో ఇల్లు ఉందని చెప్పడం ద్వారా తనకు ఇక్కడ ఇల్లు లభించకుండా చేస్తున్నారని విమర్శించారు. తాను మొదటి నుండి ఇక్కడే ఉంటున్నానని సర్వే సందర్భం కూడా తాను ఉన్నట్లు ఆమె తన ఫిర్యాదులో తెలిపారు. ఎంపీడీవో ఇచ్చిన నోటీసు రద్దు చేస్తూ తనకు రెండో విడతలో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు రద్దు చేయకుండా అనుమతించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మరో బాధితురాలు కందునూరి రేణుక భర్త యాకేష్ కూడా జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తూ తాను ఇక్కడ ఇల్లు కట్టుకొని నివసిస్తున్నప్పటికీ మరో మహిళ ఎడ్లపల్లి రేణుక పేరుతో ఇంటి నెంబర్ కేటాయించారని, ఇందుకు గ్రామపంచాయతీ మహేష్ ప్రధాన కారకుడని ఆరోపించారు. తాను తన ప్లాటు నెంబరు పైన విద్యుత్ సౌకర్యంతో పాటు గ్రామ పంచాయతీకి ఇంటి పన్ను కూడా కడుతున్నానని వివరిస్తూ ఇదే పువ్వాడ ఉదయ్ నగర్ లో ఆమెకు వేరే ప్లాటు ఉండగా తన ప్లాటు కు సంబంధించి ఇంటి నెంబర్ కేటాయించడం మాత్రమే కాకుండా ప్రస్తుతం నేను నివసిస్తున్న ఇంటి విద్యుత్ సౌకర్యాన్ని తొలగించాలని పంచాయతీ కార్యదర్శి మహేష్ కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నాడని తన ఫిర్యాదులో ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు భద్రు నాయక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శివమాల స్వాములకు భక్తిశ్రద్ధలతో టిఫిన్ సేవ...

చోడవరం శివాలయం వద్ద శివమాల, అయ్యప్ప స్వాములకు నర్సయ్యపేట స్వాముల ఆతిథ్యం...





చోడవరం సికె న్యూస్ ప్రతినిధిశివాలయం వద్ద ఆదివారం రాత్రి శివమాలధారణ చేసిన స్వాములతో పాటు అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములకు నర్సయ్యపేట స్వాములు భక్తిశ్రద్ధలతో టిఫిన్ ఏర్పాటు చేశారు. శివాలయంలో కొలువై ఉన్న పరమశివుని సన్నిధిలో, శివమాల స్వాముల పేటం వద్ద ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ఆధ్యాత్మిక భావనతో, స్వాముల పట్ల భక్తి, సేవాభావాన్ని చాటుకుంటూ నర్సయ్యపేట స్వాములు టిఫిన్ ఏర్పాటు చేసి దీక్షలో ఉన్న స్వాములకు వడ్డించారు. శివమాల స్వాములకు ప్రాధాన్యతనిస్తూ, అయ్యప్ప స్వాములకు కూడా ఆత్మీయంగా ఆతిథ్యం అందించారు.ఈ కార్యక్రమంతో శివాలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది. స్వాముల మధ్య ఐక్యత, సోదరభావం, పరస్పర సేవాభావం వెల్లివిరిశాయి. భక్తితో స్వాములకు సేవ చేసిన నర్సయ్యపేట స్వాములను పలువురు అభినందించారు..

చోడవరం గ్రంథాలయంలో ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు...





చోడవరం సికె న్యూస్ ప్రతినిధి59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చోడవరం శాఖా గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమానికి విశేష సేవలందించిన వెంకటరమణ అయ్య, గాడిచెర్ల సర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం చేసిన కృషిని స్మరించుకున్నారు.
అనంతరం గ్రంథాలయంలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన పుస్తకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. కుమార్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జనసాహితి జిల్లా అధ్యక్షుడు కె. గౌరీశంకర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి గ్రంథాలయ అధికారిణి ఎం.ఎస్.ఎల్. జోగేశ్వరి మాట్లాడుతూ గ్రంథాలయాల్లోని పుస్తకాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

పాతవలసలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

80 మందికి కంటి పరీక్షలు.. 31 మందికి శస్త్రచికిత్సలకు ఎంపిక



కె.కోటపాడు, సికె న్యూస్ ప్రతినిధి గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం పాతవలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్, శ్రీ సూర్య ప్రాథమిక కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్య బృందం ఈ శిబిరాన్ని నిర్వహించింది.ట్రస్ట్ సభ్యులు, శ్రీ సూర్య ప్రాథమిక కంటి ఆసుపత్రి యాజమాన్యం, గ్రామ యువత సంయుక్తంగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకటరావు, వైస్ చైర్మన్ ఎస్. అర్జున్, ఆప్టోమెట్రిస్ట్ సింగంపల్లి సురేష్, టీడీపీ సీనియర్ నాయకులు జామి బుచ్చిరాజు, టీడీపీ ప్రధాన కార్యదర్శి రావాడ చిన్నారావు, మాజీ ఎంపీటీసీ జామి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.ఈ శిబిరంలో మొత్తం 80 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, ఐ డ్రాప్స్ పంపిణీ చేశారు. వీరిలో 31 మందిని కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక చేసి, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులో తరలించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు సేవలందిస్తున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలను స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ వైద్య నిపుణులు డాక్టర్ దేవి, క్యాంప్ విభాగం సీనియర్ అసిస్టెంట్ పైడిరాజు, నర్సింగ్ సిబ్బంది గౌరీ, గ్రామ యువత దాలి నాయుడు, కామిరెడ్డి అప్పుడు, మత్తల అప్పారావు, సరస్వతి, కొత్తల పవన్ మాస్టారు, కింతాడ రవి, ట్రస్ట్ సభ్యులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి పెద్దపీట... మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న మంత్రి

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/సత్తుపల్లి సమగ్ర అభివృద్ధి, ప్రజల, రైతుల సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి సోమవారం సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీలో రూ. 10.80 కోట్ల అంచనాతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం చల్లగుల్ల నరసింహారావు చైర్మన్ గా సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,?గత 45 సంవత్సరాలుగా ప్రజల కష్టసుఖాల్లో, మంచీచెడుల్లో నిత్యం వెన్నంటి నిలబడి ప్రజలకోసం పనిచేశానని అన్నారు. ఏ రాజకీయ మార్పు వచ్చినా, ఏ పార్టీలో ఉన్నా ప్రజలు, నాయకులు తనను ఎప్పుడూ ఆదరించి ముందుకు నడిపించారని గుర్తుచేసుకున్నారు. ఎన్టీ రామారావు హయాంలో, అన్ని వర్గాలు, ఆరు మండలాలు కలిగిన ఉన్న సత్తుపల్లి నియోజకవర్గంలో తనకు అవకాశం దక్కడం అదృష్టమని తెలిపారు.?ఉమ్మడి రాష్ట్రంలో మొదలైన దేవాదుల, దుమ్ముగూడెం ప్రాజెక్టులు ఆగిపోయినా, తిరిగి సీతారామ ప్రాజెక్టు నియోజకవర్గానికి నీళ్లు తెచ్చామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని చెరువు ద్వారా ఇప్పటికే భూములకు నీరు అందించామని, రాబోయే సంక్రాంతి పండగ నాటికి వేశ్యాకాంతల చెరువుకు కూడా గోదావరి జలాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఎన్జీటీ సమస్యలు పూర్తి చేసుకుని, మే నెలకల్లా మరిన్ని ప్రాంతాలకు గోదావరి జలాలు అందించేలా సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. ?కల్లూరుగూడెం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణంతో, ఈ ప్రాంతంలో 3 వేల ఎకరాలలో పామాయిల్ ప్లాంటేషన్ జరిగిందని, మరో 3 వేల ఎకరాలకు కూడా రైతులు ముందుకు వస్తున్నారని తెలిపారు. పామాయిల్ రైతులు నష్టపోకుండా శాశ్వత ప్రయోజనం చేకూరుస్తామని చెప్పారు. పామాయిల్ తో పాటు కోకో, మిరియాలు వంటి ఉద్యానవన పంటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు .?ఒక విమానాశ్రయం, భద్రాద్రి రాముడికి రైల్వే లైన్, అలాగే సత్తుపల్లి మీదుగా కోవూరు, కొండపల్లికి రోడ్లు రవాణా సౌకర్యాలు మెరుగుపరచడమే తన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఖమ్మం మార్కెట్ మాదిరిగా సత్తుపల్లి మార్కెట్ ని కూడా మోడల్ మార్కెట్ గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ సముచిత రీతిలో గౌరవించుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, అందులో భాగంగానే సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చెల్లగుల్ల నరసింహారావుకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని అన్నారు. రాబోయే రెండేళ్ల కాలంలో నూతన పాలకవర్గం మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసి రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతే రాజు అనే నినాదంతో ఆరు గ్యారెంటీలతో పాటు హామీ ఇవ్వని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఉచిత బస్సు, గృహజ్యోతి ఉచిత కరెంటు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, వరి ధాన్యానికి బోనస్ వంటి చారిత్రాత్మక పథకాలు దేశంలో మరెక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే అమలవుతున్నాయని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను మంజూరు చేశామన్నారు.నవంబర్ 19 నుంచి కొత్త పెన్షన్ల పంపిణీ ప్రారంభమవుతోందని, రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందికి, సత్తుపల్లి నియోజకవర్గంలో 4,700 మందికి ఒంటరి మహిళ, వితంతు, వికలాంగ, కల్లుగీత, చేనేత కార్మిక పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మొదటి విడతలో 3,500 ఇళ్లు ఇచ్చామని, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేస్తున్నామని, మూడు, నాలుగు విడతల్లో అర్హులందరికీ ఇళ్లు అందుతాయని ఎమ్మెల్యే అన్నారు.
ప్రభుత్వం ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతిపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొడుతూ, మనం చేసిన అభివృద్ధిని గర్వంగా చెప్పుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ, మండల, పట్టణ స్థాయి కమిటీలతో పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు బలమైన ఓటు బ్యాంకు ఉందని, ఐకమత్యంతో పనిచేస్తే రాబోయే ఎన్నికల్లోనూ విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు.
రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, రానున్న అసెంబ్లీ ఎన్నికలకు రెఫరెండం లాంటివని, గతంలో తీన్మార్ మల్లన్నను గెలిపించిన తరహాలోనే ఇప్పుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అన్నారు. తద్వారా నిరుద్యోగులు, ఉద్యోగస్తుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ రాహుల్ రాజ్, ఉప సంచాలకులు వి. పద్మావతి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఆర్. సంతోష్ కుమార్, సత్తుపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా బేగం, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలని అందజేసిన మున్సిపల్ కమిషనర్

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్
లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలు అందజేసిన మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి, సుదర్శన్ గౌడ్



షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి నవంబర్ 16: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. సోమవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్, పాత మున్సిపల్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాలను మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డితో కలిసి ఆయన అందజేశారు.
ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ.. దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు చేయూత పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని, అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జగన్, ఏనుగు జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్, మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, కాంగ్రెస్ యువ నాయకుడు నవీన్ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, పిర్లగూడెం మహేష్ గౌడ్, శివశంకర్ గౌడ్, గోవిందు నాయక్, పాశం కృష్ణ, చింత సాయి తేజశ్వర్, శివ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ సకాలంలో సాగునీరు

చిట్టచివరి ఆయకట్టు వరకు నీటి సరఫరా చేయాలి

కాకినాడ, సికె న్యూస్ ప్రతినిధి రానున్న రబీ సీజన్‌లో రైతులందరికీ సకాలంలో సాగునీరు అందించి ప్రతి ఎకరాను సాగులోకి తీసుకువచ్చేలా అధికారులు, ఇరిగేషన్ ఇంజనీర్లు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి రబీ సీజన్‌కు సాగునీరు విడుదల చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, నీటి వినియోగంలో పొదుపు పాటిస్తూ చిట్టచివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు.సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఇరిగేషన్ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీటి వినియోగదారుల సంఘాలు, ప్రాజెక్టు కమిటీలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల ప్రతినిధులు, ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొని రబీ సాగునీటి సరఫరా, కాలువల నిర్వహణ, పంటల సాగు, రైతుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి ఈస్ట్రన్ డెల్టాకు సాధారణ పరిస్థితులతో పోలిస్తే సుమారు 15 శాతం తక్కువగా నీటి లభ్యత ఉన్నప్పటికీ, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించి మొత్తం ఆయకట్టుకు సాగునీరు అందించేలా ప్రణాళిక రూపొందించామన్నారు. క్రాస్ బండ్లు ఏర్పాటు చేయడంతో పాటు వంతులవారీ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, సాగునీటిని ఇతర అవసరాలకు, ముఖ్యంగా చేపల చెరువులకు మళ్లించకుండా రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.కాజులూరు, తాళ్లరేవు తదితర ప్రాంతాల్లో కాలువల్లో పడిపోయిన చెట్లు, పేరుకుపోయిన పూడిక, ఇతర అడ్డంకులను వెంటనే తొలగించి మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. అవసరమైన చోట క్రాస్ బండ్లు నిర్మించి కాలువ గట్లను పటిష్టపరచాలని సూచించారు. గొల్లప్రోలు ప్రాంతంలో స్వల్ప వర్షాలకే ముంపు సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి, అవసరమైన నిధులు మంజూరు చేయించి పూడికతీత, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లు పనుల్లో జాప్యం చేయకుండా నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేసేలా ఇంజనీర్లు పర్యవేక్షించాలన్నారు. ఏలేరు జలాశయంలో ప్రస్తుతం సుమారు 22.5 టీఎంసీల నీటి నిల్వ ఉందని, దానిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గత ఏడాది అధికంగా నీటిని వినియోగించిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఈసారి అవసరానికి అనుగుణంగానే నీటిని విడుదల చేయాలన్నారు. మార్చి--ఏప్రిల్ నాటికి కనీసం 12 టీఎంసీల నీటిని నిల్వ ఉంచేలా ప్రణాళిక రూపొందించాలని, తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని జూన్ వరకు తగినంత నీటి నిల్వలు ఉండేలా గోదావరి, ఏలేరు జలవనరులను సమన్వయంతో వినియోగించుకోవాలని సూచించారు.పీబీసీ, ఏలేరు ఆయకట్టు పరిధిలో పూర్తిస్థాయిలో రబీ పంటల సాగు జరిగేలా రైతులను సన్నద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలు, విత్తన విక్రయ కేంద్రాల్లో సబ్సిడీ విత్తనాలను అందుబాటులో ఉంచాలని, మద్దతు ధర లభించే పంట రకాల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. చెరువులపై ఆధారపడిన ప్రాంతాల్లో తక్కువ నీటితో సాగయ్యే పప్పుధాన్యాలు, ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని, మార్చి నాటికి తాగునీటి చెరువులను నింపేలా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.పంటల బీమా అమలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశంలో ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సహకార సంఘాలతో పాటు ప్రైవేటు సంస్థలు, బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన రైతులందరికీ పంటల బీమా వర్తించేలా నిబంధనలను సరళీకరించాలని కోరారు. కాకినాడ, కోనసీమ ప్రాంతాల్లో పంటల బీమా ప్రీమియం వ్యత్యాసాన్ని తగ్గించి అన్ని ప్రాంతాల రైతులకు ఒకే విధమైన తక్కువ ప్రీమియం వర్తించేలా ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు. పంట నష్టపరిహారాన్ని ప్రస్తుత రూ.10 వేల నుంచి రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకు పెంచడం, వరుస తుఫాన్ల కారణంగా పూర్తిగా నష్టపోయిన రెండో పంటకు కూడా బీమా వర్తించేలా నిబంధనల్లో మార్పులు తీసుకురావాలని ప్రతిపాదనలు పంపుతామన్నారు. ఉప్పాడ ప్రాంతంలో సముద్రపు ఉప్పునీరు చొచ్చుకురావడంతో సుమారు 200 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్న విషయాన్ని పరిశీలించి విపత్తు నిర్వహణ నిబంధనల ప్రకారం బాధిత రైతులకు పరిహారం అందించే అంశాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు.వరదలు సంభవించినప్పుడు తక్షణ నివారణ, మరమ్మతు పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు, పరిపాలనా అనుమతులు సకాలంలో మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. వరద ఉధృతిని ముందుగానే అంచనా వేసేందుకు ఆధునిక పరికరాలు ఏర్పాటు చేయాలన్న నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తిపై సంబంధిత ఇంజనీరింగ్ శాఖలతో సమన్వయం చేసుకుని చర్యలు చేపడతామన్నారు.పంట కాలువల నిర్వహణ, మరమ్మతుల కోసం పి-4 విధానంలో పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు, రిజిస్టర్డ్ స్వచ్ఛంద సంస్థలు నిర్దిష్ట కాలువలను దత్తత తీసుకునే వినూత్న ప్రతిపాదనను సమావేశంలో ప్రతినిధులు ప్రస్తావించారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. దీనివల్ల కాలువల నిర్వహణ మెరుగుపడటంతో పాటు ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గుతుందని, భవిష్యత్ తరాలకు మెరుగైన సాగునీటి వ్యవస్థ అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు.